ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర


తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY








బుధవారం 25 ఫిబ్రవరి 2026 | Wednesday 25 February 2026 | హైదరాబాద్ Hyderabad | ➪ పేజీలు: 12+12 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 27 సంచిక: 293 | Vol.No 27 Issue No .293 | www.visionandhra.in


## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

- బస్ టిక్కెట్ పొందే సౌకర్యం
- ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ఫిబ్రవరి 24 : టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణికులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్

మిగతా 2లో..

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
- 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఫిబ్రవరి24 :తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య

మిగతా 2లో..

## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

- ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం
- సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



మిగతా 2లో..

## ఎంతకాలం ఉంటానో తెలియదు..

- అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య



వాషింగ్టన్,ఫిబ్రవరి24 : నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో..

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

- డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు
- లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న
- 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి
- కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి

### ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

### ప్రజల సమస్యల కోసం ఇకముందూ పోరాడుతాం

### లొంగిన మావోయిస్టులు దేవ్‌జీ, రాజిరెడ్డి వెల్లడి





హైదరాబాద్,ఫిబ్రవరి24 : తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్

మిగతా 2లో..

## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

- అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్



హైదరాబాద్,ఫిబ్రవరి24 : రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర

మిగతా 2లో..

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు



వరంగల్,ఫిబ్రవరి24 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం

మిగతా 2లో..

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

- మా నేతలను జైలులో పెడితే భయపడబోం
- నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్
- బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్



ఆదిలాబాద్,ఫిబ్రవరి24 : ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్‌ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని

మిగతా 2లో..



## జిహెచ్‌ఎంసిలోనూ పాగా వేస్తాం

- ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం,
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి24 :జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి

మిగతా 2లో..

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్షపడాల్సిందే

- ఆనాటి బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు
- రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని రుజువయ్యింది
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,ఫిబ్రవరి24 : కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్ష పడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు వాడారో ఆ పెరుమాళ్లకే తెలియాలి. జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు చెప్పింది. అది నెయ్యే కాదని సీబీఐ రిపోర్టు ఇచ్చింది. ఇది ధర్మానికి సంబంధించిన విషయం. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి. తితిదే పాత బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు? అంటే ఆయనకూ భాగం ఉన్నట్టే

మిగతా 2లో..

## వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ

- 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగం
- రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ
- ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగానే కల్తీ జరిగిందని చెప్పా
- అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారు
- కల్తీపై దేవుడే తనతో విషయాలు వెల్లడించేలా చేశారు
- మహాపాపం' పేరిట లడ్డూ కల్తీ పై అసెంబ్లీలో బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్



అమరావతి,ఫిబ్రవరి24 :వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక

మిగతా 2లో..

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

- అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోదీ
- మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్



భోపాల్,ఫిబ్రవరి24 : భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర

మిగతా 2లో..

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ – ప్యూర్ – రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది. మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి–24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి,హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

హైదరాబాద్,ఫిబ్రవరి24 : ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

# జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷–డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984–89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010–16 మధ్య ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999–2000లో ఏటూరునాగారం–మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

### ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

మావోయిస్ట్ పార్టీకి చెందిన అగ్రనేతలు డిజిపి ఎదుట లొంగిపోయారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ సందర్భంగా దేవ్‌జీ మీడియాతో మాట్లాడుతూ.. 'అనారోగ్య కారణాల రీత్యా నేను లొంగిపోయాను. రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితం గడపాలని భావిస్తున్నాను. దశాబ్దాల కాలం నుంచి నేను నమ్మిన సిద్దాంతాల ప్రకారమే ప్రజల కోసం పనిచేస్తాను. ప్రజల సమస్యలపై ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాను. త్వరలో రాజకీయ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భావిస్తున్నాను. మీరు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. నేను ఏది మాట్లాడినా అపార్థాలకు దారితీసే విధంగా ఉంటుంది. నేను రాజకీయ జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరడిగే ప్రశ్నలకు నేను చెప్పే జవాబు.. రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించవద్దని అన్ని విషయాలు పంచుకోవడం లేదు' అని అన్నారు. మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. చట్ట ప్రకారమే పోరాటం చేయాలని లొంగిపోయాం. మావోయిజం అనేది ఎప్పటికీ అంతం కాదు. కొన్ని ప్రశ్నలను ప్రభుత్వంతో చర్చిస్తాం. త్వరలో అన్ని ప్రశ్నలకు జవాబు చెప్తాం' అని అన్నారు.

# వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ

విషయాల్లో తప్పులు చేశారు. 2019–24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 – 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టుతోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. 2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసాయనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. అఈ÷ుఖీఎ ల్యాబ్ రిపోర్ట్ వస్తే.. దానిని సైతం తొక్కిపెట్టారన్నారు. 2024 జులై 23న రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం చంద్రబాబు తెలిపారు. జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ఎ÷–లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తిరుమలకు ఏ మతస్థులైనా రావొచ్చునని.. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని చెప్పారు. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. నాటి టీటీడీ బోర్డు చైర్మన్ పీఏ చిన్నఅప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారని చెప్పారు. ఇవన్నీ నాటి టీటీడీ చైర్మన్, బోర్డుకు తెలిసే జరిగాయని తెలిపారు. నాడు లడ్డూలో నాణ్యత తగ్గిపోయిందని చాలా ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.నాటి టీటీడీ చైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని రసాయనాల నెయ్యి సరఫరా చేశారని తెలిపారు. కల్తీ నెయ్యి తయారీకి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు దర్యాప్తులో తేలిందని సీఎం చంద్రబాబు వివరించారు.

### 5 నిముషాల ఆలస్యాన్ని

# పరిగణిస్తాం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷–జెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జ్గం÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు.

ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖీ.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

విమర్శించారు. క్యాతన్‌పల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్షపడాల్సిందే

కదా?' అని పవన్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగించలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్దాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పుచేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు. తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. 'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చినవారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్టు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామివారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఎంతకాలం ఉంటానో తెలియదు..

మార్–ఎ–లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్–ఎ–లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు.2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

# సంపాదకీయం

## ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి–పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడంతో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌదరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

## పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్

ములుగు ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.తేదీ.25.02.2026 బుధవారం నుంచి 18.03.2026 బుధవారం వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, తేదీ.14.03.2026 శనివారం నుంచి తేదీ.16.04.2026 గురువారం వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో 1981 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు, 1860 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చీటింగ్ వంటివి జరగకుండా చూడటానికి ముగ్గురు అధికారుల బృందంతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ , ఇద్దరు అధికారులతో కూడిన ఒక సిట్టింగ్ స్క్వాడ్ టీమ్ ను ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానికి ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్లు,ఏటూరు నాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి తుపాకుల గూడెం నుంచి



ఏటూర్ నాగారం వరకు, వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు పేరూరు నుంచి వాజేడు వరకు, వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు వెంకటాపురం నుంచి వాజేడు వరకు, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జాకారం పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్నపేట నుంచి జాకారం వరకు, టీజీ ఎమ్మెస్ బండారుపల్లి లో పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్నపేట నుంచి బండారుపల్లి వరకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడ్వాయి పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసే విద్యార్థులకు బీరెల్లి రంగాపూర్ నుంచి తాడ్వాయి వరకు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయనీ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు కేవలం హాల్టికట్ తప్ప ఎలాంటి వస్తువులను తీసుకు వెళ్లడానికి అనుమతి లేదని, తమ వస్తువులను భద్రపరచడానికి క్లోక్ రూమ్ సిద్ధం చేశామని,పరీక్ష కేంద్రాల సమీపంలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బి.ఎస్.ఎన్ సెక్షన్ 163 ( సి ఆర్ పి సి 144) అమలు చేయాలని, జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పరీక్ష పత్రాల తరలింపులో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యవంతమైన బెంచి లను , లైటింగ్, వైద్య శిబిరం తదితర వసతులను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల విషయంలో విద్యార్థులకు సందేహాలు తలెత్తితే ప్రత్యేకంగా డిస్టిక్ కంట్రోల్ రూమ్ 9390959967,6281556365 నెంబర్ లను సంప్రదించవచ్చని , విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8:30 నిమిషాలకే చేరుకోవాలని మధ్యాహ్నం 12 గంటల కు పరీక్ష పూర్తి అయిన తరువాతనే పరీక్షా కేంద్రాల నుంచి బయటికి వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఐ ఈ ఓ, డీఈవో, ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన డిగ్రీ కళాశాల అడ్మిషన్ పోస్టర్ బ్యానర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక బోథ్ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల యొక్క డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్ ,బ్యానర్ ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారికంగా ప్రారం భించారు. 2026 – 27 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టబడింది.విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అందుబాటులో ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు బి.ఎ,బీకాం (సిఎ) ,బిజెడ్ సి ,డాటా సైన్స్, ఎంపిసిఎస్ గురించి అడ్మిషన్ విధానం గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివకృష్ణ మరియు అధికారులు, అధ్యాపకులు ఎస్. సురేందర్, గణేష్,ప్రీతం పాటిల్ మొదలైన వారు పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ విద్యాలయం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేసినారు.

## ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 24,(విజన్ ఆంధ్రా): ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి, మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయండి


### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం హైదరాబాద్‌లోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డా యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించ ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లో కి అనుమతించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. ములుగు జిల్లా నుంచి కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గది నుంచి జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 10 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 1981 మంది, ద్వితీయ సంవత్సరం లో 1860 మంది మొత్తం 3841 మంది విద్యార్థులు హాజరు




అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 తరగతి పరీక్షలకు 20 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 3290 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఐ ఈ ఓ, డీఈవో, ఎన్పీడీసీఎల్ డి ఈ డిటిఓ, టీజీఎస్ఆర్టిసి డిఎం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాబోయే రోజుల్లో ప్రజల భూ సమస్యల పరిష్కారంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని, కాబట్టి నూతన లైసెన్సు సర్వేయర్లు నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా సర్వే శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన నూతన లైసెన్స్ సర్వేయర్లకు లైసెన్స్ ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ తో కలిసి సర్వేయర్ లకు లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సర్వే వ్యవహారాలలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లు నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. భూ వివాదాల పరిష్కారంలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పనిచేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో సర్వేయర్లకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. భూ సర్వే ప్రక్రియల్లో ఎటువంటి అక్రమాలు, నిర్లక్ష్యాలకు తావులేదని, అలాంటివి చోటు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ సర్వేయర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏ డి శ్రీనివాస్, ఇతర సర్వే శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రాఘవేంద్ర కరిమల కళాశాల విద్యార్థికి ద్వితీయస్థానం

జన్నారం, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రస్థా యి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రాఘవేంద్ర కళాశా ల విద్యార్థి పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచి సీఎం కప్ బహుమతిగా గెలుచుకున్నాడు. సీఎం కప్ పో టీలలో భాగంగా హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వె యిట్ లిఫ్టింగ్ పోటీలలో జన్నారం మండలకేంద్రం లోని రాఘవేంద్ర కరిమల జూనియ ర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసి మొదటి సం వత్సరం చదువుతున్న కొట్టె అభిషేక్ పాల్గొని ద్వితీ యస్థానంలో నిలిచి సిఎం కప్ గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా మంగళవారంరోజున రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్, మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశే ఖర్ అభిషేక్ ను అభినందిస్తూ మిఠాయి తినిపిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థు లకు క్రీడలు ఎంతో అవసరమని చదువు తోపాటు క్రీడలలో రాణిస్తే భవిషత్తులో ఎన్నో అవకాశాలు వుంటాయని అన్నారు. అభిషేక్ మున్ముందు ఇ లాంటి




కప్ లు మరెన్నో గెలిచి, కళాశాలకు మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల కర స్పాండెంట్ ఎర్ర సంపత్, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మ ణ్, డీన్ హేమలత షిండే, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపవాసాల లక్ష్యం దైవభీతి

ఖమ్మం , ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర): ఉపవాసాల లక్ష్యం దైవభీతి , తద్వారా మానవులలో నైతిక విలువల ప్రవర్తన తీర్చిదిద్దడం అని జమా ఆతే ఇస్లామీ హింద్ జిల్లా మహిళా పబ్లిక్ రిలేషన్ కన్వీనర్ హాజీరా సదఫ్ అన్నారు. జమాతే ఇస్లామి హింద్ సెంట్రల్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం లో రాపర్తి నగర్ లో ఉన్న తెలంగాణ మైనారిటీ ఖమ్మం గర్ల్స్ కాలేజీ లో విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది

ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ దెవభీతి జనింప చేసి నెఎతిక ప్రవర్తన తీసుకు రావడమే ఉపవాసం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఉపవాసం అనేది అన్ని మతాలవారు ఆచరిస్తారని అన్నారు. ఉపవాసం పాటించినప్పుడే మనిషిలో దెవభీతి నిగ్రహ శక్తి , సహనం పెరగడం తో పాటు మనిషికి అకలి భాధ తెలుస్తుందని అన్నారు ఇతరుల ఆకలి బాదను అర్థం చేసికోగల్గుతాడన్నారు. ఉపవాసం మనిషిని సంస్కరిస్తుందని , సంస్కారమైన వ్యక్తుల ద్వారానే సత్సమాజం ఏర్పడుతుందన్నారు, కాబట్టి ప్రతి ఉపవాసి మనోవాంచలకు దూరంగా వుడడంతో పాటు సమాజంలో మంచిని పెంచి , చె డు ను పారద్రోలే ప్రయత్నం చేయాలన్నారు. అంతిమ దెవ గ్రంథమైన ఖుర్అన్ అవతరించడం వల్లనే ఈ రంజాన్ నెలకు ఇంతటి ప్రాధన్యత చేకూరిందని , ఇది సమస్త మానవాళికి మార్గదర్శకమన్నారు. ఉపవాసం




వల్ల శాస్త్రీయంగా లాభాలను గురించి వివరించారు అనంతరం కో కన్వీనర్ జహీరా ఫాతియా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు.కొత్త విషయాలు కంటే చదివిన వాటిని పదేపదే రివిజన్ చేయటం వల్ల గుర్తుండటం సులభతరం అవుతుందని అన్నారు ఆత్మవిశ్వాసంతో పరీక్షకు సిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించి మైనార్టీ గురుకుల కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , సభ్యులు నస్రీన్, సుమయ్య తరున్నం , కళాశాల ప్రిన్సిపాల్ అఖిల , ఉపాధ్యాయులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ సమీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ మంగళవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, జయరాజ్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, బషీర్ ఆర్ఎల్సి, విజిలెన్స్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, పదో తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి):జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సూచించారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ఇప్పటికే ఇంటర్ పదో తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి బుధవారం నుంచి జిల్లాల్లో మొత్తం 12,653 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. వారిలో ప్రథమ సంవత్సరం 6,216 మంది విద్యార్థులు, 6,437 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 25 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చ్ 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 37 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7, 228 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని రకాలుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వొద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద, ప్రశ్న పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అంజయ్య, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా డియ్యం అండ్ హెచ్ ఒగా రవీందర్ గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా డియ్యం అండ్ హెచ్ ఓ గా రవీందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు.

## హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన వివాహ విందుకు షబ్బీరాలకి ఆహ్వానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): మార్చ్ 4వ తేదీన ప్రముఖ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన వివాహ విందు కి రావలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని ఆహ్వానించిన హీరో ఆనంద్ దేవరకొండ పెళ్లి పత్రిక అందజేశారు.

## సైబర్ నేరాల నిందితులు అరెస్ట్ ఏసీపీ వసుంధర యాదవ్



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): 547 కోట్ల సైబర్ నేరాల దోపిడీ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన కీలక నిందితుడు ఉడతనేని వికాస్ చౌదరితో పాటు మరో 13 మందిని సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. క్షేత్రస్థాయిలో కేసు విచారణ కొనసాగుతుందని మంగళవారం సత్తుపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో చెప్పారు.

## గుడిసె రాజశేఖర్‌కు సత్కారం




ఖమ్మం ఫిబ్రవరి 24 (విజన్ఆంధ్ర): విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృబాషా దినోత్స వంలో కవి, రచయిత వికాస వేదిక సాహిత్య సంస్థ యువత విభాగం అధ్యక్షులు గుడిసె రాజశేఖర్ కు శభావేదిక పై హరికృష్ణ, ఉమామహేశ్వర్ రావులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాహితీ వేత్తలు సాధనాల, లెనిన్ శ్రీనివాస్, భారతి, శ్రీనివాస్, రామయ్య, జహీరుద్దీన్, జయవాసు, రాజేందర్, పెరుమాళ్ళపల్లి రమేష్ బాబు,సుధాకర్, నరసింహ చారి తదితరులు అభినందనలు తెలియజేశారు.


## పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా? -ఎంపీ రవిచంద్ర



ఖమ్మం, ఫిబ్రవరి, 24 (విజన్ ఆంధ్రా): ఖమ్మం నగర శివారు లోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర తీవ్రంగా ఖండించారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

## ఘనంగా “యస్ ఫార్మసీ” ప్రారంభం



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : అందరిని ఆరోగ్యంగా, సంతోషంగా ఉంచాలనే విశ్వాసంతో నాణ్యమైన మందులను కస్టమర్లకు అందించాలనే మంచి ఉద్దేశంతో “యస్ ఫార్మసీ” – మేకింగ్ యు హెల్దీ అండ్ హ్యాపీ – నీ ప్రారంభించామని ప్రధాన నిర్వాహకులు ఎం. పరమేశ్వర్ తెలిపారు. ఈ “యస్ ఫార్మసీ” ని, ప్లాట్ నెం. 62 వద్ద. బౌద్ధనగర్ సాయిబాబా ఆలయం పక్కన, బ్యాంక్ కాలనీ రోడ్, శ్రీ దుర్గా ఎస్టేట్స్, సుచిత్ర, హైదరాబాద్ లో ఆదివారంనాడు స్థానిక కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రకాశనం చేసి లాంఛనంగా, ఘనంగా ప్రారంభించారు. ఆనందోత్సాహాల మధ్య ఎంతో అట్టహాసంగా ప్రారంభమయిన ఈ “యస్ ఫార్మసీ” కార్యక్రమంలో గౌరవ అతిథులుగా సిహెచ్. మహేందర్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ హాజరవ్వగా, ప్రత్యేక అతిథులుగా విజయ్ వర్ధన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పేట్ బషీరాబాద్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభినందనలను, శుభాకాంక్షలు అందజేశారు . ఈ సందర్భంగా “యస్ ఫార్మసీ” ప్రధాన నిర్వాహకుడు ఎం. పరమేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ అలాగే ఇతర అనుమతులతోనే తాము ఈ యస్ ఫార్మసీ ని ఏర్పాటు చేశామని తెలిపారు. తమ వద్ద అన్ని బ్రాండెడ్ మందులు, శస్త్రచికిత్సా వస్తువులు,బేబీ కేర్ ప్రొడక్ట్స్, మహిళల సంరక్షణ మందులు, అన్ని సాధారణ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలియజేస్తూ, కస్టమర్లకు ప్రారంభ ఆఫర్ గా మొదటి 9 రోజుల పాటు 1000/- కంటే ఎక్కువ విలువైన మందుల కొనుగోలుపైన 25 శాతం తగ్గింపు ఉంటుందని అలాగే, ఉచిత హోమ్ డెలివరీ కూడా చేస్తామని తెలిపారు. మందులపై 20 శాతం డిస్కౌంట్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ ఫార్మసీ ఇతర నిర్వాహకులు ఎం. వంశీకృష్ణ, ఎం. వంశీ మోహన్, డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.


## అక్రమ రవాణా నివారించడంలో అంగన్వాడీ టీచర్స్ పాత్ర చాలా కీలకం



ఖమ్మం, ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ): ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మహిళా శిషు సంక్షేమ శాఖ ఖమ్మం సమన్వయం తో అంగన్వాడీ టీచర్స్ కీ మనుషుల అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పైన రెండు రోజుల శిక్షణ కార్యాక్రమంను జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి విజేత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .అనంతరం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ఒక అంతర్జాతీయ సమస్య, ముఖ్యంగా మహిళలు, అమ్మాయిలు దీని బారిన పడుతున్నారు, ప్రేమ పెళ్లి ఉద్యోగం సినిమా అవకాశాలు డబ్బు ఆశ చూపి అమ్మాయిలను మోసం చేసి వేరే ప్రదేశాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాల్లో అమ్మివేస్తున్నారు. అక్కడ వారు అత్యంత దారుణంగా హింస కు గురి అవుతున్నారు. ఒక మహిళా ఇలాంటి వాటిని తట్టుకునే శక్తి ఉంటుందా, ఇలాంటి వాటిని చూసి ఉపేక్షించకుండా వెంటనే రిపోర్ట్ చేయాలి, ప్రతి అంగన్వాడీ టీచర్ అక్రమ రవాణా పై అవగాహనా పెంచుకుని నివారించడానికి ప్రయత్నం చేయాలి అని అన్నారు .సీడీపీఓ వీర భద్రమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ పాత్ర సమాజ అభ్యున్నతికి ఎంతో అవసరం అని, మన పరిధిలోని మహిళలు, అమ్మాయిలు జాగ్రత్త గా ఉండేలాగా అవగహన కల్పించాలి, ముఖ్యంగా సైబర్ ట్రాఫికింగ్ ద్వారా సోషల్ మీడియా గేమ్స్ లాంటి వాటి ద్వారా మోసం చేయబడుతున్నారు. ఏదైనా జరిగినప్పుడు భయపడకుండా ఎలా, ఎవరికి సమాచారం ఇవ్వాలి అనేది తెలుసుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పించాలి అని అన్నారు .ప్రజ్వల సంస్థ సమన్వయ కర్త సురేష్ కుమార్ మాట్లాడుతూ... సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా, శిక్షణ కార్యక్రమం లను నిర్వహిస్తున్నము. ఈ శిక్షణలో అక్రమ రవాణా మరియు సైబర్ ట్రాఫికింగ్ ఎలా జరుగుతుంది, అమ్మాయిలను ఎలాంటి హింసకు గురి చేస్తున్నారు అనే అంశాలు, అదేవిదంగా చట్టాలు భారతీయ న్యాయ సంహిత ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ యాక్ట్ పోక్సో యాక్ట్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ జూవెనల్ జస్టిస్ యాక్ట్ లాంటి చట్టాలు, 1098 (చైల్డ్ లైన్) 100 (పోలీస్) 181 (మహిళా హెల్ప్ లైన్) 1930 (సైబర్ ట్రాఫికింగ్) ల గురించి వివరిస్తూ అంగన్వాడీ టీచర్సగా సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా నిరోదానికి సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు. ప్రజ్వల సిబ్బంది అనిల్ కుమార్, మిథాళి రాజ్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షల నిర్వహణ

### గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఆదిలాబాద్ జిల్లాలో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ క్యాంపు ఆఫీసు నుండి సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన రూట్లలో ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ఏఎన్ఎంలతో కూడిన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోరని స్పష్టం చేశారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ప్రశ్నపత్రాల తరలింపులో పోలీసు ఎస్కార్ట్ తప్పనిసరి అని పేర్కొన్నారు. పరీక్ష ముగిసిన అనంతరం జవాబు పత్రాలను కట్టుదిట్టమైన భద్రత మధ్య పోస్టల్ విభాగానికి చేరవేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, వివిధ మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలతొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట,ఘనపూర్, కాన్గల్ గ్రామలలో నిన్న కురిసిన అకాల వర్షానికి పంట నష్టం అంచనా వేయడానికి డిస్ట్రిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ స్వరూప రాణి గారితో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని అన్నారు.రైతులు అధైర్య పడవద్దు అని పంట నష్టం అంచనా కొరకుూణాూ మల్లయ్య, ఏవో మోహన్, ఏ ఈల ద్వారానష్టపోయిన రైతులునమోదుచేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి గారు,ూవీజ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి గారు,సర్పంచ్లు ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, గౌరవ సర్పంచ్లు, రాంపురం రమేష్,చిక్కుడు కళావతి స్వామి,లాచోళ్ళరవీందర్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు సంతోష్,ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందా సత్తయ్య, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,పంది రాజు,రమేష్ గౌడ్,భూపాల్ రెడ్డి,రేపాక తిరుపతి, దేవునూరి పోచయ్య, కనికి స్వామి, ఉప్పలయ్య, ముక్కెర కనకయ్య,భారత్ మాజీ సర్పంచ్ నర్సింలు,తేజ పాల్గొన్నారు.

## పేదల గుడిసెల కూల్చివేత అమానుషం మాజీ ఎంపీ నామ



ఖమ్మం ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ): ఖమ్మం నగర కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూములల్లో నివసిస్తున్న వందలాది పేదల గుడిసెలను కూల్చివేయడం అత్యంత దురదృష్ట కరమని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఆక్షేపించారు.ఏళ్ల తరబడి అక్కడ నివసిస్తూ జీవనోపాధి సాగిస్తున్న పేద కుటుంబాలకు ముందస్తుగా ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా గుడిసెలను కూల్చివేసి వారిని రోడ్డున పడవేయడం అత్యంత దుర్మార్గమైన చర్య” అని నామ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి, చెమటోడ్చి కట్టుకున్న పేదల ఇళ్లను క్షణాల్లో నేలమట్టం చేయడం పేదల గుండెలను పగలగొట్టే చర్య అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ కూల్చివేత సమయంలో మీడియాను కూడా రానివ్వకుండా అడ్డుకోవడం, పారదర్శకత లేకుండా చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పేదలపై ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం సరైంది కాదని, ప్రభుత్వానికి బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. భూదాన్ భూములల్లో నివసిస్తున్న వారి వివరాలు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు లేదా స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.పేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ నిలబడ తుందని, వారి హక్కుల కోసం పోరాడతామని నామ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో అభివృద్ధి అవసరం ఉన్నప్పటికీ, అది పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేసేలా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కలెక్టరను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా సమీకృత కార్యాలయంలో ఐపీఎస్ ఎంఎస్ ఆయిషా ఫాతిమా

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 24 ఫిబ్రవరి: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలమంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో శిక్షణ ఐపిఎస్ ఏంఎస్. అయేషా ఫాతిమా జిల్లా కలెక్టర్ కె. హైమావతి ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో శాంతి భద్రతల విషయాల గురించి క్షుణ్ణంగా అధ్యయనం చెయ్యాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ ఐపిఎస్ అధికారికి సూచించారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మున్సిపల్ చైర్పర్సన్...



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర): కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన తిరుమల వసంత గంగాధర్ లు కుటుంబ సమేతంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మాట్లాడుతూ. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు తమపై నమ్మకంతో మున్సిపల్ చైర్పర్సన్ గా బాధ్యతలు అప్పగించడం జరిగిందని, వారు అప్పగించిన బాధ్యతలను కర్తవ్యంతో నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తామని, పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడతామన్నారు. కోరుట్ల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరినట్లు మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, నూతనంగా ఎన్నికైన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్... జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్..



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర): 25వ తేది బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి,ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మన జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# కుమ్మెర మల్లన్న జాత నిర్వాహకుడు

### శ్రీనివాస్ రెడ్డిని కఠినంగా శిక్షించాలి బొడ్డు నరసింహులు యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24: యాదవ్ బీసీ సంక్షేమ సంఘంరాష్ట్కార్యదర్శిరెండు నెలల పసికందు ప్రాణాలు బలి తీసుకొన్నా అగ్రకులనికిచెందిననిర్వకులు.భాధితులు పిర్యాదు చేయడానికి వెళ్తే. నిందుతులు అగ్రకులానికి చెందిన రెడ్డి సామాజిక వర్గం అని కంప్లేట్ తీసుకొని పోలీస్అధికారులు.ప్రశ్నిచిన కుటుంబం పై దాడిచేసిన సర్పంచ్ మరియు అతని వర్గం.దాడిలో రెండు నెలల పసికందు చిన్నారి మృతి. బీసీ సంక్షేమ సంగం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ తోగుట మండల బీసీ జాక్ అధ్యక్షులు పాతుకుల వెంకటేశం యాదవ్ గారితో కలిసి మాట్లాడుతూ. గత ఐదు రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో బీసీ సామాజిక వర్గానికి చెందిన చాకలి గణేష్ చంద్రకళ కుటుంబం మల్లన్న స్వామి దైవదర్శనానికి వెళితే అక్కడున్న జాతర నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి సామాజిక వర్గం. గణేష్ కుటుంబానికి 100 రూపాయలు టికెట్ కట్టి దర్శనం చేసుకోవాలని ఆదేశించగ.ఇక్కడ బీసీ చాకలి మేము గుడికి సున్నం వేసే వారిని మేమెందుకు డబ్బులు కట్టాలి ఫ్రీగా దర్శనం చేసుకుంటామని అనగా అక్కడ ఉన్న సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అతని అనుచరులు చంద్రకళ కుటుంబం పైన చేయి చేసుకుని కొట్టడం జరిగింది. అక్కడున్న మహిళను కొడుతున్న సమయంలో మాకు రెండు నెలల ప్రతిపాప ఉన్నది ఈమె మొహం చూసిన అమలను వదిలిపెట్టమని ప్రాధేయపడగా. మహిళా చేతిలో ఉన్న రెండు నెలల పాపను కింద పడేసి పాప పైన కాలు వేసి తొక్కడం వలన పాపకు గాయాల రెండు రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఒక గుడికి సర్పంచ్లు ఎంపీలు ఎమ్మెల్యేలు ప్రజాప్రతిని ఎవరైనా వెళితే వారికి ఫ్రీగా దర్శనానికి పంపిస్తారు కానీ ఇక్కడ ఈ బీసీ సామాజిక వర్గానికి కుటుంబం ఏం తప్పు చేసిందని ఈ విపరీతంగా కొట్టారు ఆ పాపకు చావుకు కారణమైనటువంటి జాతర నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి ఆ గ్రామ సర్పంచ్ ముత్యం రెడ్డి పదవి నుండి సస్పెండ్ చేస్తూ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ప్రభుత్వం తక్షణమే దాడి చేసిన సర్పంచ్ మరియు అతని అనుచరులను శిక్షించాలని అన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారుల పైన కూడా చర్య తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. చనిపోయిన పసి పాప కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 50 లక్షలరూపాయలుఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులను సస్పెండ్ వెంటనే చేయాలి మరియు నిందితులను వెంటనే శిక్షించాలని లేనిపక్షంలో రాష్ట్రంలో ఉండే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీబహుజనుల ప్రతి గ్రామాన మండల కేంద్రాల జిల్లాకేంద్రాలరాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా నిరసన కార్యక్రమాలుచేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను వారిపైన పెట్టి అరెస్టు చేసే రిమాండ్కుపంపియగలరని అన్నారు. ఇలాంటి సంఘటనలు మరి ఎక్కడ జరగవద్దని బహుజన సంఘాలు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తోగుట మండల అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్. నరేందర్ కుర్మ.బొడ్డు తిరుపతి యాదవ్. భారత్ కుమార్. సత్తయ్య. దుర్గ ప్రసాద్. హరీష్ గౌడ్. నర్సింలు పాల్గొన్నారు.

# ఇంటర్,10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి -రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు




జనగామ,ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర): ఇంటర్,10వతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ఇంటర్ 10వ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని,10వ తరగతి వార్షిక పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతీ పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్ధులు పరీక్ష సమయానికి చేరుకునేలా, ఆర్టిసి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ వీసీ లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనగా వీసీ అనంతరం ఎస్.ఎస్.సి (రూజ) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని 6,445 మంది విద్యార్థులు ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరుకానున్నారన్నారు .ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.రవాణా శాఖ ద్వారా గ్రామీణ మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.పరీక్షల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక హెల్ప్లైన్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తల్లిదండ్రులు, ప్రజలు, అన్ని వర్గాలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. మల్లికార్జున్,టీఎస్ఎన్పీడీసీఎల్ అధికారి సంపత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి (ఇూూ), మున్సిపల్ కమిషనర్, పోస్టల్ శాఖ అధికారులు, జిల్లా రవాణా అధికారి (ఇూ), వివిధ శాఖల అధికారులు, అదనపు డైరెక్టర్ సత్యమూర్తి, ఏసీజీఈటీ టి. రవికుమార్, డీసీఈబీ జనగామ అసిస్టెంట్ సెక్రటరీ మెరుగు రామరాజు పాల్గొన్నారు.

## వంశీ భార్గవకు సత్కారం



ఖమ్మం ఫిబ్రవరి 24 (విజన్ఆంధ్ర ): విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృబాషా దినోత్సవంలో కవి, రచయిత వికాస వేదిక సాహిత్య సంస్థ యువత విభాగం అధ్యక్షులు గుడిసె రాజశేఖర్ కు శభావేదిక పై హరికృష్ణ, ఉమామహేశ్వర్ రావులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాహితీ వేత్తలు సాధనాల, లెనిన్ శ్రీనివాస్, భారతి, శ్రీనివాస్, రామయ్య, జహీరుద్దీన్, జయవాసు, రాజేందర్, సుధాకర్, నరసింహ చారి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ




నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్ను కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ డిఎస్ఆర్.రాజేందర్ సింగ్ , ప్రొఫెసర్ పి. బాలభాస్కర్ లు మంగళవారం హైదరాబాద్, నాంపల్లిలోని కళాశాల విద్య కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ జాతీయ సదస్సు " ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా హైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్" అనే అంశంపై మార్చి 6,7 తేదీల్లో జరగనుంది. ఈ సదస్సుకు రాష్ట్రంలోని వివిధ విశ్వ విద్యాలయాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన డెలిగేట్స్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతిని మరియు ఈ సదస్సు కన్వీనర్ డాక్టర్ నర్సింగు శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్య అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ వి. రాజేంద్ర ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 లో మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026లో మెడల్స్ సాధించిన సిబ్బందిని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 పోటీలు ఫిబ్రవరి 16 నుండి 21 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మరియు సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వ హించబడ్డాయి. ఈ క్రీడా పోటీలలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు చెందిన సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో మెడల్స్ సాధించి జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా ఎస్పీ మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందిస్తూ, వారి కి మెడల్స్ అందజేశారు. విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపుతూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తు లో జాతీయ స్థాయి పోటీల్లో కూడా మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. యాదాద్రి జోన్-ఎ పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఈ క్రీడా పోటీలలో పాల్గొని పలు మెడల్స్ సాధించడం విశేషం. ఈ కార్య క్రమంలో ఏ.ఆర్. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు రాము, ఆదిరెడ్డి, నాగ రాజు, ఆర్.ఐలు శ్రీనివాస్, సంతష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పునర్ ప్రతిష్ట కొరకు కృషి చేస్తా..



సూర్యాపేట ఫిబ్రవరి 24:(విజన్ ఆంధ్ర): సూర్యాపేటలో నూతన బొడ్రాయి పునర్ ప్రతిష్ట కొరకు నా వంతు కృషి చేస్తానని మునిసిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తెలిపారు. మంగళవారం బొడ్రా బజార్లో గల శ్రీ వేదాంత బజన మందిరంలో పూజల అనంతరం బిఆర్ఎస్ నాయకులు షీలా శంకర్ కోరిక మేరకు మందిరం ప్రక్కనే ఉన్న బొడ్రాయిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు, నాయకులతో సంప్రదించి నూతన బొడ్రాయి ప్రతిష్ట కొరకు కృషి చేస్తానని తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్ వల్దాసు లక్ష్మి, ఆర్యవైశ్య నాయకులు రాచర్ల వెంకటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాస్, సోమ సుమన్, వల్దాస్ ముకేష్ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వ కుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సుపరింతెన్డెంట్లు పూర్తి బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్డెంట్లు మరియు మండల విద్యాదికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉం డాలన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 14.03.2026 నుండి ప్రారంభం అవుతాయని,ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని ,జిల్లా లో 69 పరీక్ష సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగిందని, ఉదయం9.30 నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందని , అదే విధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి ,ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు మరియు సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూచించారు. పరీక్ష కేంద్రంలో పరిసరాల్లో సెల్ ఫోన్లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు మొత్తం 13579 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలులోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించ రాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏ సి జి ఇ , మండల విద్యాదికారులు, ప్రదానోపాద్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే లక్ష్యంగా బోడుప్పల్...

## సర్కిల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

బోడుప్పల్,ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర) : పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో స్వచ్ఛతే లక్ష్యంగా బోడుప్పల్ సర్కిల్ను పరిశుభ్రమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఆయన విస్తృతంగా క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. పారిశుధ్య పరిస్థితులు, ఇంటింటి చెత్త సేకరణ స్వచ్ఛ ఆటో వాహనాల పనితీరు అంశాలపై డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్.డబ్ల్యూ.ఎమ్) జాహ్నవి శశాంక్లతో సమగ్ర సమీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ శాతం, వాహనాల అందుబాటు, కార్మికుల హాజరు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. రహదారుల రెండు వైపులా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ లను గుర్తించి, అక్కడ మళ్లీ చెత్త పేరుకుపోకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెండింగ్ ప్రాంతాలను క్లియర్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛ ఆటో వాహనాల సంఖ్యను పెంచి ప్రతి ఇంటి నుంచి నిర్దిష్ట సమయానికి చెత్త సేకరణ జరిగేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా స్వచ్ఛ ఆటోలకు మాత్రమే ఇవ్వాలని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఏఈ (ఎస్.డబ్ల్యూ.ఎమ్) మహేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్పీ రాష్ట్ర కార్యాలయ కో-ఆర్డినేటర్గా బట్టమేకల లింగం యాదవ్ నియామకం



బోడుప్పల్,ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యాలయ కో-ఆర్డినేటర్గా బట్టమేకల లింగం యాదవ్ను నియమించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లింగం యాదవ్కు నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర కార్యాలయ వ్యవహారాలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నిబద్ధతతో పనిచేస్తూ నాయకత్వ విశ్వాసాన్ని పొందిన కార్యకర్తగా లింగం యాదవ్ గుర్తింపు పొందారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను సమర్థంగా నడిపించి సంస్థను మరింత విస్తరించాలని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరి శంకర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు బయ్యా వెంకటేష్యాదవ్, రంగన్న పాల్గొన్నారు.

## హోమ్ గార్డ్ కుటుంబానికి అండగా సీపీ గౌష్ ఆలం. రూ. 1 లక్ష ఆర్థిక సాయం



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ విధి నిర్వహణలో ఉంటూ ప్రమాదానికి గురైన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో హోమ్ గార్డుగా విధులు నిర్వహిస్తున్న శారద (48) కుటుంబానికి హోంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సైదాపూర్ పి.ఎస్.లో హోమ్ గార్డుగా పనిచేస్తున్న శారద గారు, ఇటీవల తన విధులు ముగించుకుని భర్త శ్రీనివాస్‌తో కలిసి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ రోడ్డు ప్రమాదంలో శారద గారితో పాటు ఆమె భర్తకు కూడా తీవ్ర గాయాలయ్యాయి (కాళ్లు విరిగాయి). చికిత్స అనంతరం, ప్రస్తుతం వారు ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీపీ గౌష్ ఆలం తక్షణమే స్పందించి, వారి వైద్య ఖర్చులు మరియు ఇతర అవసరాల నిమిత్తం హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయల చెక్కును శారద భర్త శ్రీనివాస్‌కు సీపీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జానిమియా, హెడ్ కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి ; జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : ఈ నెల 25 వ తేదీ నుండి మార్చి 18 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణాదిత్యలతో కలిసి హైదరాబాద్ నుండి ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై మాట్లాడుతూ బుధవారం నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్ ,ఒకేషనల్ విద్యార్థులు కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు



హాజరవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహిం చేందుకుగాను సంబంధిత అధికారులతో ఇది వరకే సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని , ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, 5 నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారుఇంటర్ పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్‌తో పాటు, తాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని, పరీక్ష విధులు నిర్వహించే వారికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని ,పరీక్షల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో పాటు, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, పరీక్షలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 9848309004 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేకించి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం పరిధిలో 163 బిఎన్‌ఎస్‌ఎస్ చట్టం అమలు చేయాలని, పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలన్నీ మూసివేయాలని ఆయన ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు 45 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 45 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు, అలాగే వచ్చే నెల 14 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా,సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డిఈఓ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# బడుగు బలహీన వర్గాలుగా పుట్టడం మా తప్పా...





**కుల దురహంకారం నశించాలి**
**చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలి...**
**హంతకులను పట్టుకుని వెంటనే శిక్షించాలి**
**బీసీ జనసేన ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో ధర్నా కార్యక్రమం**
**ధర్నా కార్యక్రమంలో షాద్ నగర్ జాతీయ బీసీ జనసేన**

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో అగ్రవర్ణాల దాడికి బలైపోయి ఒక చిన్నారి జీవితం విషాదాంతంగా ముగియడం అందరికీ తెలిసిన విషయమే. చిన్నారి మృతికి నిరసనగా ఇప్పటికే పలు సంఘాలు ధర్నా కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని, చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న విషయం మనకు అందరికీ విదితమే. కుమ్మెర జాతరలో చిన్నారి మృతికి నిరసనగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం బీసీ జాతీయ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రాగ్యా ఆధ్వర్యంలో ఆర్. కృష్ణయ్య మరియు జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి స్రవంతి రాజ్,నియోజకవర్గం అధ్యక్షురాలు జక్కుల జలజ, రాజేందర్ తదితరులు పాల్గొని నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలుగా పుట్టడం మా తప్పా అంటూ ప్రశ్నిస్తూ, ఈ కుల దురహంకారం నశించాలని చిన్నారి హత్యకు కారణమైన నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాలని, చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని పోలీసులను కోరారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షించిన సీఎస్




ఖమ్మం, ఫిబ్రవరి- 24 ( విజన్ ఆంధ్ర ): ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని లిసి.ఎస్. కే రామకృష్ణారావులి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్‌లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు.

# కోరుట్ల మున్సిపల్ చైర్మన్ వసంత గంగాధర్ లను ఘనంగా సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు...



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర): కోరుట్ల మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన తిరుమల వసంత గంగాధర్ లను మంగళవారం రోజున వారి స్వగ్రామంలో కలిసి యువజన కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో దిగిన చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వసంత గంగాధర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేస్తే తప్పకుండా గుర్తింపు ఉంటుందని, దానికి ఉదాహరణ మేమె అని , మాకు అవకాశం ఇచ్చిన కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ. యువజన కాంగ్రెస్ నేపథ్యం నుండి నేడు మున్సిపల్ చైర్మన్ వరకు తిరుమల గంగాధర్ ల ప్రయాణం మాకు ఆదర్శం అని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని , కాంగ్రెస్ పార్టీకి విధేయతగా ఉన్న తిరుమల వసంత గంగాధర్ లకు చైర్మన్ పదవి ఇచ్చిన జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు లకు యువజన కాంగ్రెస్ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ , ఉపాధ్యకులు ముక్కెర రాజేష్ , ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ , యువజన కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి విజయ్, పాల్గొన్నారు.

# శ్రీ వేదాంత భజన మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు..



సూర్యాపేట ఫిబ్రవరి 24:(విజన్ ఆంధ్ర): శ్రీ వేదాంత భజన మందిరములో జరుగుతున్న 24వ వార్షికోత్సవ పూజల సందర్భంగా మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది దంపతులతో పాటు 39 వ వార్డు కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ సందీప్ దంపతులు 23 వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ లక్ష్మి లు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ 24వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎంతో పురాతనమైన ఈ మందిరం గత 74 సంవత్సరాలుగా వినాయక చవితి పూజలు, శ్రీరాముని వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అనుగ్రహంతో సూర్యాపేట పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం మందిర కమిటీ అతిథులకు శేష వస్త్రాలతో చిరు సన్మానం చేశారు. అర్చకులు ధరూరి సింగరాచార్యులు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సో మ అశోక్, వీరవెల్లి రామమూర్తి,సోమ సుమన్, అర్చకులు రాఘవాచార్యులు, కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగ రాజు ,బజ్జూరి శ్రీనివాస్,సోమ ధనంజయ, పాల్వాయి రవీందర్,శీల శంకర్, చల్లా సత్యనారాయణ, వెంపటి సురేష్, రాచర్ల ప్రేమ లత, నకిరేకంటి హేమలత, ధరూరి గోదాదేవి,వల్దాస్ ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను పట్టించుకోవడం లేదు..



సూర్యాపేట ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను పట్టించుకోవడం లేదని ఆర్టీసీ తెలంగాణ మజ్దూరి యూనియన్ రాష్ట్ర చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిగ మల్లయ్య,ఆర్టీసీ తెలంగాణ మజ్దూరి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు హైదరాబాదులో జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వందలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఆర్టీసీ కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తే దానిని మేము సక్సెస్ చేశామని అన్నారు. మా ఆర్టీసీ కార్మికుల బాధలను ప్రభుత్వానికి తెలియజేయడానికి తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు ఈరోజు లక్షలాదిమందిగా తరలివస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సంతకం తోనే మీ జీవితాల్ని మారుస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనం ఇస్తామని, ఆర్టీసీలో కాంట్రాక్టు పద్ధతి ఉండదని, 2017 పే స్కేల్, 2021 పే స్కేల్ ఇస్తామని, ఆర్టీసీ కార్మికులు ఎవరైనా చనిపోతే వాళ్ల పిల్లలకు జాబులు ఇస్తామని ఇచ్చారు. కానీ వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి కానీ ఇందులో ఏ హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సారధ్య కమిటీ రాష్ట్ర కార్యదర్శి బెల్లి నరసయ్య యాదవ్, నల్గొండ రీసన్ కార్యదర్శి ఎస్ ఎస్ గౌడ్, ఎస్ భవాని, ఎం లక్ష్మయ్య, జి ఏకాంబరం, రమేష్, సాగర్, రేణుక, శ్రీనివాస్, ఉమాదేవి, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మొదటి గ్రామకు సభ మంచి స్పందన లభించడం అభినందనీయం బేతాళ పాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ జి సునీత మహేష్



జూలూరుపాడు ఫిబ్రవరి 25( విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఎన్నికైన తర్వాత మొట్టమొదటి గ్రామసభ కావడంతో విశేషమైన స్పందన లభించింది ప్రజలు గ్రామ సమస్యలను ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ముందు ఉంచారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ సునీత మహేష్ మాట్లాడుతూ గ్రామ సభ ద్వారా ప్రజలు సమస్యలను లిఖితపూర్వకంగా అందించి పరిష్కారమార్గం తెలుసుకుంటారు. గ్రామానికి బేతాళ పాడు బొడ్రాయి నుండి అడవికి వెళ్లే వ్యవసాయ రైతులకు రైతు కూలీలకు ఉపయోగపడే డొంకదారి కి కనీస సౌకర్యాలు కలిగే విధంగా మెటల్ రోడ్డు మార్గంగా తీర్చిదిద్దాలని అవసరం ఉన్న చోట కరెంటు స్తంభాలను వేయాలంటూ గ్రామం మంచినీటి సరఫరా చేసే పని కోసం సర్పంచ్ అధ్యక్షతన విడబ్ల్యూ ఎస్ సి (విలేజ్ వాటర్ సప్లై కమిటీ) ఏర్పాటు చేయడం తద్వారా తాగు సాగు నీటి సౌకర్యాలను పరిష్కార మార్గం దొరుకుతుందని ఉపాధి హామీ పథకం ద్వారా అనేక రకాల వ్యవసాయ భూములకు సాగు నీటి సౌకర్యాలను కల్పించడం ద్వారా అటు రైతులకు ఇటు ఉపాధి కూలీలకు మేలు సమకూర్చిన వాళ్ళు అవుతామని ముందుకు సాగాలని తీర్మానించినట్లు తెలిపారు. గ్రామం లో ప్రతి సంక్షేమ పథకాలు పారిదర్శకంగా జరగాలని గ్రామ క్యాబినెట్ ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆరోగ్య సమస్యల నుండి ఉపకేంద్రం ద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ముందుకు సాగుదామని అన్నారు. ఇలా పలు సమస్యల పై ప్రశ్నలు వాటికి సంబంధించిన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్కే ఇస్మాయిల్ ఉప సర్పంచ్ బీ అశోక్ గ్రామ ప్రజలు గ్రామ ఆరోగ్య సిబంది ఆశ వర్కర్ లు అంగన్వాడీ లు పాల్గొన్నారు.


# అమెరికా ఒత్తిడికి తలొగ్గిన భారత ప్రభుత్వం

## ఎం సిపిఐయు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య




ములుగు ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం రాజస్థాన్ జోధ్పూర్ టౌన్ లో ఎం సి పి ఐయు పార్టీ ఆల్ ఇండియా కన్వెన్షన్ కామ్రేడ్ గోపి కిషన్ అధ్యక్షతన రెండో రోజుల సమావేశాలు జరగగా జాతీయ అంతర్జాతీయ పరిణామాల మీద ఓంకార్ అశోక్ బంగు ప్రవేశపెట్టిన రిపోర్టు మీద చర్చల్లో పాల్గొంటూ గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని పరిపాలిస్తున్నది మోడీ సర్కార్ కాదని అమెరికా సామ్రాజ్యవాది ట్రంపు అదుపు ఆజ్ఞలు తో ప్రభుత్వ నడుస్తుందని భారత ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడుతుందని భారత వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసి విధానాలు మోడీ ఒప్పుకొని 140 కోట్ల జనాభా తరపున ట్రంప్ కు కృతజ్ఞతలు తెలపడం దుర్మార్గమైన చర్య అని స్వామినాథన్ కమిషన్ రిపోర్టు ఎమ్మెస్పీ ధర నిర్ణయిస్తామని రైతులను ధనవంతులను చేస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు.


# తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. టీజేఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎన్నో వేషన్ నిర్వహించబోతోంది కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ జిల్లాలకు నంబంధించిన యువతను ప్రోత్సహించడానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు టీజీఏసి కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, డిపిఆర్ఓ తిరుమల, ఈ డిఒ,ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

## భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకండి

### దేవుని గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర



ములుగు ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండలం కొత్తూరు గ్రామంలో దేవుని గుట్ట పైన పురాతన ఆలయంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవ జాతర కార్యక్రమం తేదీ. 28. 02. 2026 శనివారం నుండి తేదీ 02. 03. 2026 సోమవారం వరకు అతి వైభవంగా నిర్వహించ బడునని తేదీ 28. 02. 2026 శనివారం రోజున అభిషేకం పూజలు తేదీ. 01. 03. 2026 ఆదివారం రోజున ఉదయం 11.30 గంటలకుస్వామివారి కల్యాణ మహోత్సవం కలదని. 0 2. 03. 2026 సోమవారం రోజున హోమం పూర్ణావతి స్వామి వారికి, మొక్కులు సమర్పించుట గుట్ట కింద బండ్లుతిరుగుట కార్యక్రమం నిర్వహించబడును. జాతర కార్యక్రమంలో భాగంగా స్వామివారి కల్యాణ అనంతరం మరియు మొక్కులు సమర్పించే రోజు రెండు రోజులు దాతల సహకారంతో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది వేసవి దృశ్య భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాట్లు కలవని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఒక ప్రకటనలో దేవాలయ పరిరక్షణ కమిటీ వారు కోరారు.

## బాక్స్ డ్రైన్ నిర్మాణంతో వరద నీటి ముంపు సమస్యకు చెక్:

### మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) : బాక్స్ డ్రైన్ నిర్మాణంతో వరద నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. మైనంపల్లి హనుమంత్ రావు ఆదేశాలు మేరకు డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డినగర్ లో 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను ఆయన కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,శాస్త్రి, వినయ్ కుమార్,మహేశ్ కుమార్,సునీల్,అశోక్ కుమార్, బల్వంత్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## రైతులను మోసం చేసి గలిగిన ప్రభుత్వం

### రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు




జూలూరుపాడు ఫిబ్రవరి 25 (విజన్ ఆంధ్ర):కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది. రైతులు వరి పంట వేసి పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం వైపు చూస్తున్నారు.రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తి అయి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా ఉన్నారు. రైతే రాజు అంటూ నే రైతును తొక్కేస్తున్నారు .ఇప్పటికైన ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం చేలేదు కౌలు రైతులకు అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు బూడిదలో పోసిన పన్నీరు లాగ అయిపోయిందని అన్నారు ఇప్పటియన ఖాతాలో రైతు భరోసా నిధులు మంజూరు పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## నేటి నుండే ఇంటర్ పరీక్షలు...

### ఐదు నిమిషాల ఆలస్యమైన పరీక్షకు అనుమతి...

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర): జిల్లా వ్యాప్తంగా రేపటి నుంచి 30 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వారి హాల్ టికెట్ లో సూచించిన కాలమానం ప్రకారం కంటే అరగంట ముందుగానే ఎగ్జామ్స్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు, అదేవిధంగా ఎవరైనా విద్యార్థి పరీక్షలకు ఐదు నిమిషాలలో లేటుగా వచ్చిన పరీక్ష హాల్లో అనుమతించాలని సెంటర్ల యాజమాన్యానికి సూచించడమైనది. జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం 7699 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 7424 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.విద్యార్థులు వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా విద్యార్థులను పరీక్ష హాలుకు అనుమతించాలని సూచించడమైనది. ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్, మేనేజ్మెంట్ లు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని సూచించడమైనది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం ఉంటుంది, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లయితే టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు నేరుగా ఫోన్ చేయవచ్చు అని టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని బి.నారాయణ జిల్లా పరీక్షల కన్వీనర్ వెల్లడించారు.

# డిమాండ్లు నెరవేర్చకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా : బోడె రామచంద్రయాదవ్





హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : బీసీల ఆత్మగౌరవ పతాకం రెపరెపలాడింది. అణచివేతపై బీసీ సమాజం సింహంలా గర్జించింది. భారతచైతన్య యువజన (బిసివై) పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ- గుంటూరు హైవేలోని "పూలే-అంబేద్కర్-మండల్-కర్పూరి ఠాకూర్ ప్రాంగణం"లో ఆదివారంనాడు ప్రభంజనంలా జరిగిన చారిత్రాత్మక "బీసీ సింహగర్జన" మహాసభకు రాయలసీమ రోషం, తెలంగాణ పోరాట స్ఫూర్తి, ఉత్తరాంధ్ర ఆత్మగౌరవంతో వేలాదిగా జనం తరలివచ్చారు. ఈ సభ వేదికగా, బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ నేతృత్వంలో ప్రభుత్వానికి 30 రోజుల గడువు విధిస్తూ, బీసీల హక్కుల కోసం తమ ఐదు ప్రధాన డిమాండ్లను నెరవేర్చకపోతే ఏప్రిల్ 11న, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రోజున విజయవాడ నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంపై రామచంద్రయాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ తెలుసు కోవలసింది ఏంటంటే, రాష్ట్రంలోని 1124 బీసీ హాస్టళ్లలో ఒక్కదానికి కూడా సొంత భవనం లేదని, ఒక్కో గదిలో 20-30 మందిని పశువుల్లా కుక్కుతున్నారు. అలాగే రోజుకు కేవలం 13 రూపాయల మెస్ చార్జీలతో నాణ్యత లేని ఆహారం పెడుతున్నారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా అమ్ముతున్నారని, దీనివల్ల బహుజన బిడ్డల భవిష్యత్తే నాశనమవుతోందని, దీనిపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరపాలని, లేకపోతే దేవుడు కూడా క్షమించడని హెచ్చరించారు. దోపిడీ పార్టీలను బంగాళాఖాతంలో కలపాలని బీసీ, దళిత, కాపు, వైశ్య, బ్రాహ్మణులు ఏకం కావాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలు వెన్నుముక అని చెప్పి, అధికారంలోకి వచ్చాక వెన్ను విరుస్తున్నారు. బీసీలకు పదవులు ఇచ్చినా, ఉత్సవ విగ్రహాలుగా మార్చి నిధులు ఇవ్వడం లేదన్నారు. 175 మంది ఎమ్మెల్యేలున్న అసెంబ్లీలో 55శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 34 సీట్లే ఉన్నాయని తెలిపుతూ, అభివృద్ధి చెందుతున్న బీసీ నాయకులపై విషము చల్లు తున్న వారిని బహుజనులు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. టీడీపీ, వైసీపీలలో ఉన్న బీసీ నాయకులు ఆ పార్టీల మోచేతి నీళ్లు తాగడం మానేసి, ఆత్మగౌరవంతో బయటకు రావాలని కోరారు. దళితులు, కాపులు, వైశ్యులు, బ్రాహ్మణులతో సహా బహుజనులందరూ ఏకమై ఈ దోపిడీ పార్టీలను బంగాళాఖాతంలో కలిపి, రాజ్యాధికారం సాధించాలన్నారు. ఈ సభా వేదికగా ప్రభుత్వం తక్షణమే బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. అలాగే రాజధానిలో వెయ్యి ఎకరాలు బిసిలకు కేటాయించాలన్నారు. అలాగే సమగ్ర కులగణన జరపాలని, తమ జనాభా ఎంతో తేల్చి ఆప్రకారం రిజర్వేషన్లను ఇవ్వాలనారు. 1983లో టీడీపీ ఇచ్చిన హామీ ప్రకారం, చట్టసభల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, అలాగే బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలన్నారు. పేరుకే పదవులు ఇచ్చి, నిధులు ఇవ్వకుండా మోసం చేయడం ఆపాలని తెలుపుతూ, కార్పొరేషన్లకు వెంటనే నిధులు కేటాయించాలనే ఐదు ప్రధాన డిమాండ్లను రామచంద్రయాదవ్ పునరుద్ఘాటించారు. ఈ ఐదు డిమాండ్లను నెరవేర్చడానికి ప్రభుత్వానికి 30 రోజులు సమయం ఇస్తున్నానన్నారు. లేనిపక్షంలో, ఏప్రిల్ 11న పూలే జయంతి రోజున విజయవాడలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని తెలిపారు. ఇది మరో కురుక్షేత్రానికి నాంది పలుకుతుందని రామచంద్రయాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ పీఏసీ సభ్యుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు ఇతర ప్రముఖులు, రెండు రాష్ట్రాలకు చెందిన బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కక్షిదారులకు జాతీయ లోక్ అదాలత్ సువర్ణ అవకాశం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎమ్.ఆర్.సునీత



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సువర్ణవకాశం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లాలోని జిల్లా ప్రధాన న్యాయస్థానంలో 28/03/2026 నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ గురించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిమ్ లు, చెక్ బౌన్స్ కేసులు మరియు ఇతర రాజీ పడదగిన క్రిమినల్ కేసులను కక్షిదారులు రాజీ పడి డబ్బు మరియు సమయాన్ని ఆదా చేసుకోవాలి అని సూచించారు. లోక్ అదాలత్ వలన సంవత్సరాల తరబడి ఉండే కోర్టు కేసులకు తక్షణ పరిష్కారం లభిస్తుందని, ఎటువంటి కోర్టు ఫీజు చెల్లించనవసరం లేదు అని,దావా వేయడానికి కోర్టుల్లో చెల్లించిన కోర్టు ఫీజు వాపస్ చేయబడుతుంది అని తెలిపారు. అదే విధంగా హిట్ అండ్ రన్ కేసులపై సమావేశం, ఫోక్సో రివ్యూ కమిటీ మీటింగ్, అండర్ ట్రైల్ రివ్యూ కమిటీ మీటింగ్, కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ మరియు డిస్టిక్ కేస్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, వి. రజని, న్యాయమూర్తులు జి.కలర్చన, కె. కార్తీక్ రెడ్డి, బి శ్రీలత, నోముల అశ్విని, బి శిరీష, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గోపాల్ రెడ్డి, శ్రీనివాసచారి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రాజేష్, సునీత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ బాలయ్య, కృష్ణయ్య, రఘు, శ్రీదేవి సిడబ్ల్యుసి వనజ, సఖి ఇన్చార్జ్ కవిత, వనపర్తి జిల్లాలోని మొత్తం సబ్ ఇన్స్పెక్టర్స్ మరియు భరోసా కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల విషయంలో జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయం

### - తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర): తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ మంగళవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా యందు మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాన్సువాడలో ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా అక్కడ శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం నెలకొల్పిన జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ పనితీరును ప్రశంసిస్తూ మైనార్టీ కమిషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ను అభినందించారు. సమస్యాత్మక పరిస్థితుల్లో చట్టం , శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసు అధికారులు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించిన విధానం అభినందనీయం అని తెలిపారు. ప్రజల్లో నమ్మకం కల్పిస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జయరాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బషీర్, ఆర్ఎల్సీ, విజిలెన్స్ అధికారులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టిన గడ్డ అభివృద్ధికి ఎన్ఆర్ఐల భారీ విరాళం..

### కేఎంసీ మౌలిక సదుపాయాల కోసం రూ.10 కోట్లు ప్రకటించిన ప్రవాస భారతీయులు..

### మీడియ ముఖంగా అభినందించిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ) : స్వదేశం పట్ల మమకారం, పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఎన్ఆర్ఐల బృందం ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడించారు. శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గతంలో అమెరికాలో పర్యటించిన క్రమంలో అమెరికాలో స్థిరపడిన ఎన్నారై లను ప్రత్యేకంగా కలసి వరంగల్ వాసులుగా నగరానికి మీవంతు సహకారం అందించాలని కోరారు. ఈ మేరకు డాక్టర్ సుజీత్ కుమార్ నేతృత్వంలోని సుమారు 200 మంది ఎన్ఆర్ఐలు కలిసి కాకతీయ మెడికల్ కాలేజ్ (కేఎంసీ) మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 10 కోట్ల విరాళం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆధునిక వైద్య పరికరాలు, అదనపు వార్డులు, రోగుల కోసం అవసరమైన సౌకర్యాలు, విద్యార్థులకు శిక్షణ వనరులు వంటి అంశాలపై ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది ప్రజలు కేఎంసీ, ఎంజీఎం ఆసుపత్రులపై ఆధారపడుతున్నారని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇవే ప్రధాన వైద్య కేంద్రాలని, ఈ విరాళం ద్వారా అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి పరికరాల ఏర్పాటు, అత్యవసర వైద్య విభాగాల బలోపేతం, శస్త్రచికిత్స సదుపాయాల విస్తరణకు దోహదం కానుంది. ఇటీవలి కాలంలో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సదుపాయాలు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలోనూ అదే దిశగా పురోగతి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, "విదేశాల్లో స్థిరపడినా స్వగ్రామ అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తాన్ని ప్రకటించడం గర్వకారణం. ఇది కేవలం విరాళం కాదు, వరంగల్ పశ్చిమ ప్రజల ఆరోగ్య భద్రతకు పెట్టుబడి" అని అన్నారు. ఎన్ఆర్ఐల సేవాభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. మన వరంగల్ నుంచి విద్యను అభ్యసించే విదేశాల్లో స్థిరపడిన అందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామ సభలతో సమస్యలు పరిష్కారం: మండల ప్రత్యేక అధికారిని జ్యోతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): గ్రామ సభలతో సమస్యలు పరిష్కారం అవుతాయని మండల ప్రత్యేక అధికారిని జ్యోతి ప్రజలకు సూచించారు. మండలం జరుగుతున్న గ్రామ సభలలో గ్రామస్తులు విధిగా పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సర్పంచులు, కార్యదర్శులు అందుబాటులో ఉంటారని సమస్యలుంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులకు తెలిపారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సంగమేశ్వర్, సీతారాం పల్లి గ్రామపంచాయతీ లొ గ్రామసభ నిర్వహించారు గ్రామంలో సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ రానున్న వేసవికాలంలో ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని, పారిశుధ్యం పై శ్రద్ధ పెట్టాలని ఇంటి పనులు 100 శాతం వసూలు చేయాలని గ్రామంలో ఉపాధి హామీ పనులకు కూలీలు ఎక్కువ మొత్తంలో వచ్చేలా ఎఫ్ ఏ గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, నర్సరీ లో ప్రజలకు కావాల్సిన మొక్కలు పెంచాలని పాఠశాలల మధ్యాహ్న భోజనంలో ఎలాంటి నాణ్యత లోపించకుండా ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తున్న అన్ని సౌకర్యాలు ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని విషయంలో సర్పంచులు చొరవ తీసుకోవాలని గ్రామంలో గ్రామస్తులు ఉద్యానవనాలు, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్స్, వేసుకోవాలని దోమకొండ మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి గ్రామస్తులకు సూచించారు. ఇతర విషయాలపై చర్చించారు. సీతారాం పల్లి గ్రామంలో మొక్కలకు నీళ్లు పోసారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లను ఎంపీడీవో పరిశీలించారు. ప్రజావాణిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం సంబంధించిన స్థలము వివాదంపై ఫిర్యాదు వచ్చినందున ఫిర్యాదు పై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ సర్పంచ్ లోయపల్లి శ్రీనివాసరావు, సీతారాంపల్లి సర్పంచ్ వెన్నెల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వార్డ్ సభ్యులు గ్రామస్తులు హాజరయ్యారు.

– నేడు సీతారాంపూర్ లో గ్రామసభ

దోమకొండ మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి ఒక ప్రపంచం తెలిపారు. గ్రామ ప్రజలు గ్రామ సభకు హాజరై, గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించాలని ఆయన ప్రజలకు సూచించారు

## గోదావరి పుష్కరాలు 2027కు కట్టుదిట్టమైన భద్రతా ప్రణాళిక...

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్...



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర): రాబోయే గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణకు సంబంధించి భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పుష్కరాలు జరిగే ప్రాంతాల పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సంబంధిత సి.ఐలు, డి.ఎస్.పిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖ తరపున చేపట్టాల్సిన సమగ్ర భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, పార్కింగ్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల విస్తృత ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు, విఐపీ ఘాట్‌లు, పుష్కర ఘాట్‌లు, తాత్కాలిక స్నాన ఘాట్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రాబోయే పుష్కరాలను పురస్కరించుకొని జిల్లాకు ప్రతిరోజు సుమారు15 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారి భద్రతను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. గత పుష్కరాల అనుభవాలను విశ్లేషించి,ఈసారి మరింత కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన స్నాన ఘాట్‌లు, మంగళ ఘాట్, విఐపీ ఘాట్‌లు, పుష్కర హారతి ప్రదేశాలు మరియు ఇరుకు రహదారులను హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించి అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని తెలిపారు. ప్రతి ఘాట్‌కు ప్రత్యేక అత్యవసర మార్గం కేటాయించి అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేసి, వాహనాల రాకపోకలకు వన్‌వే, ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలని, పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పిలు రఘు చందర్, రాములు, సి.ఐలు అనిల్ కుమార్, సుధాకర్, రామ్ నరసింహా రెడ్డి, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ అభివృద్ధికి మైలురాయి ఎయిర్‌పోర్టు

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతిపాదిత ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమైన సమీక్షా మరియు సమన్వయ సమావేశం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ , ఎమ్మెల్యే ఆదిలాబాద్ పాయల్ శంకర్ పాల్గొన్నారు. సమావేశంలో భూ సేకరణకు సంబంధించిన సవాళ్లు, మాస్టర్ ప్లాన్ పరిధిలో వివిధ శాఖలు ప్రతిపాదించిన అభివృద్ధి పనులు, ప్రాజెక్టు కారణంగా ప్రభావితమయ్యే ఆస్తులు, రహదారులు మరియు భవనాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిలాబాద్ పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు ఆదిలాబాద్ జిల్లా భవిష్యత్తును పూర్తిగా మార్చే అభివృద్ధి ప్రాజెక్టు అని పేర్కొన్నారు. పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు పెరగడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంగా తెలియజేశారు. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఆర్ & బి, మిషన్ భగీరథ తదితర శాఖలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావాలంటే అధికారులంతా ఒకే దిశగా కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ తుది ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. జిల్లా పరిపాలన అందిస్తున్న సహకారానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏసీ రెవెన్యూ ఏసీ లోకల్ బాడీస్ ఆర్డీఓ, ఆదిలాబాద్ ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారులు ఆర్ & బి అధికారులు మున్సిపల్ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరిక్షల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ఇంటర్ పరిక్షల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్, ప్రథమ ద్వితీయ పరిక్షల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్, ప్రథమ, ద్వితీయ సవత్సరం పరిక్షలు ఉదయం 9గం. నుండి మద్యాహ్నం 12గం. వరకు ఉంటాయని తెలిపారు. ఇంటర్ పరిక్షల కొరకు 19 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఒకేషనల్ కోర్సుకు చెందిన 9716. మంది విద్యార్థులు పరిక్షలకు కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, సరిపడ పర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా వుండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిక్ష కేంద్రం వద్ద బి.ఎన్.ఎస్ 163 చట్టం ప్రకారం 144 సెక్షన్ ఉంటుందని పరిక్షలు జరిగే సమయాలలో జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వుంచేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశ్న, జవాబు పత్రాల తరలింపులో జాగ్రత్తలు తీసుకుంటా మన్నారు. పరిక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులు, ఓ ఆర్ యస్ ప్యాకెట్లలో వైద్య సిబ్బంది వుంటారని, పరిక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులు పరిక్ష సమయానికి ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సమయానికి చేరుకునేల ఆర్ టి సి బస్సులు నడిచేల చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షలను ప్రశాంతంగా జరిగేల అధికారులు సమన్వయంతో పని చేసేలా పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఇంటర్, ఎస్.ఎస్.సి పరీక్షలకు ఐదు నిమిషాల వరకు అనుమతి: సీఎస్ కె.రామకృష్ణారావు

**ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 151 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు, ఒక లక్ష 35 వేల మంది అభ్యర్థులు హాజరు: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి**



మల్కాజిగిరి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో జరగనున్న ఇంటర్ మీడియేట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణారావు మాట్లా డుతూ.. ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయాని కన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రా లపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు.. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ కేంద్రంలో ఒక ఏ.ఎన్. ఎం, ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడ దని, అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వ యంతో పని చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని, అదే విధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను అనుమతించడం లేదన్నారు. కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పరిస్థితులలో ఉపయోగించ దానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏ పరీక్షా కేంద్రం లో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. ఈసారి మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా, వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన, కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ... ఇంటర్ పరీక్షలకు గాను జిల్లాలో 151 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక లక్ష 35 వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, హై పవర్ కమిటీని ఏర్పాటు చేసి పూర్తి బందోబస్తుతో పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు, సిసి కెమెరాలు ఏర్పాటు, వైద్య సదుపాయం, శానిటేషన్ ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షల సమయానుకూలంగా అదనపు బస్సులను కేటాయించడం జరిగింద న్నారు. పదవ తరగతి పరీక్షలకు కూడా ఉన్నతా ధికారుల సూచనల మేరకు ఏర్పాటు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్లా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం బుధవారం ఫిబ్రవరి 25 నుంచి, మార్చి 18 వరకు, 8635 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 8891 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 17,526 విద్యార్థులు, 31 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 52 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 10,928 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144)అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఐఈఓ గణేష్ జాదవ్, డిపివో రమేష్, వైద్య, రవాణా, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం

**సర్వేంద్రియానాం నయనం ప్రధానం**
**రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి - క్షేమంగా ఇంటికి తిరిగి చేరండి**
**250 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు.**
**పాల్గొన్న వివిధ రాష్ట్రాల జిల్లాల లారీ డ్రైవర్లు నేరడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్ ఆటో, టాక్సీ డ్రైవర్.**
**నిష్ణాతులైన వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ.**
**40 డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాల అందజేత.**
**"అరైవ్ అలైవ్ 2.0" లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను అరికట్టవచ్చు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్ 2.0" కార్యక్రమం సందర్భంగా మంగళ వారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని మన్నూరు గ్రామం నందు గల "ఎస్ కన్వెన్షన్" హాల్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. డ్రైవర్లకు ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన లారీ డ్రైవర్లు, మరియు జిల్లాలోని నేరేడిగొండ, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలకు చెందిన 250 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ ఆదిలాబాద్ లోని నిష్ణాతుడైన వైద్యులు డాక్టర్ కృష్ణ ప్రసాద్ చే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద 40 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇచ్చారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడుపుతున్న వాహనాలపై, ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు సిహెచ్ రమేష్, బండారి రాజు, ఎస్ఐ లు ఇమ్రాన్, శ్రీకాంత్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చించోలి-బి మహిళా ప్రాంగణంలో ఉద్యం నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహణ




నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 24,(విజన్ ఆంధ్రా); మంగళవారం సారంగాపూర్ మండలం చించోలి. బి గ్రామం మహిళా ప్రాంగణంలో ఉద్యం నమోదు అవగాహన కార్యక్రమం కింద, ఆర్ఏఎంప్ (RAMP) పథకం ద్వారా ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్ (EDC) ఆధ్వర్యంలో చించోలి-బి గ్రామంలోని మహిళా ప్రాంగణంలో ఉద్యం నమోదు (Udyam Registration) పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆశావహ వ్యాపారవేత్తల కోసం నిర్వహించబడింది. ఇందులో ఉద్యం నమోదు ద్వారా లభించే ప్రయోజనాలు మరియు ప్రాధాన్యత గురించి అధికారులు వివరించారు. ముఖ్యంగా సులభంగా బ్యాంకు రుణాలు పొందడం, విద్యుత్, పన్నులపై సబ్సిడీలు, ప్రభుత్వ సబ్సిడీలు, వివిధ పథకాల ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు జిల్లా పరిశ్రమల కేంద్రం (DIC) వివిధ ప్రభుత్వ పథకాలైన పీఎంఈజీపీ (PMEGP), పీఎంఎంవై (PMMY), పీఎం విశ్వకర్మ (PM Vishwakarma), టీ-ప్రైడ్ (T`PRIDE), డీఈఈటీ (DEET) పథకాల గురించి వివరించి, వాటి ద్వారా వ్యాపారవేత్తలకు లభించే ప్రయోజనాలను తెలియజేశారు. బ్యాంకు రుణాల ప్రక్రియపై వివరించి, వ్యాపారవేత్తలు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం ఎలా పొందాలో మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో TSWCDC జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, సౌమ్య, శ్రీ రమేష్ (EGMM) వనరుల వ్యక్తిగా పాల్గొని, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ప్రధాన కార్యక్రమాలపై సమాచారం అందించారు.

# ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

## రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజల నుండి వచ్చే అర్జీలు, ఫిర్యాదులకు అధికారులు సరైన సమాధానం ఇవ్వడంతో పాటు పరిష్కారం దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పానగల్ మండలాలకు సంబందించిన రెవెన్యూ, గృహ నిర్మాణం, శాఖలపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షత వహించారు. సమీక్షలో భాగంగా రెవెన్యూ, హౌసింగ్ మరియు ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను మంత్రివర్యులు కలెక్టర్ సమక్షంలో అధికారులతో చర్చించారు. పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 11 లో ఓ రైతుకు చెందిన భూమి పొరపాటున గతంలో అటవీ భూమి గా నమోదయిందని దరఖాస్తు చేసుకున్నారని, ఆయన సమస్య పరిష్కారం కాకపోవడం పై అధికారులను ప్రశ్నించారు. వెంటనే సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుని పది రోజుల్లో సమస్య పూర్తయినట్లుగా తనకు తెలియజేయాలని ఆదేశించారు. అదేవిధంగా దావాజ్ పల్లి తండా, కిష్టాపూర్ కు సంబంధించిన పలువురు రైతులు తమ పోడు భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై అధికారులను ఆరా తీసిన మంత్రి వెంటనే ఆయా రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పానగల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ శాఖ పరిధిలో భూములకు సంబంధించిన అంశాలన్నింటినీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిష్కారం చేయాలని కలెక్టర్ కు సూచించారు. హౌఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఇల్లు మంజూరు అయ్యి ఇంకా నిర్మాణం ప్రారంభించుకొని వారందరినీ గుర్తించి సమావేశం నిర్వహించాలని సూచించారు. వారంతా నిర్మాణాలు ప్రారంభించుకోకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వేగంగా వారందరూ ఇంటి నిర్మాణాలు ప్రారంభించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. హౌఅనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే అర్జీలు, ఫిర్యాదులకు అధికారులు సరైన సమాధానం ఇవ్వడంతో పాటు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సహనంతో విని పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు ఉదయం వేళల్లోనే క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని సూచించారు. కేవలం కార్యాలయ పరిమితుల్లో కాకుండా ఫీల్డ్‌లో పని చేస్తూ ప్రజలకు సేవలందించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పని చేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా అటవీశాఖాధికారి సత్యనారాయణ, ఇతర అధికారులు, పానగల్ మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో చేసిందేమీ లేదు..


## అభివృద్ధి పనుల్లో శూన్యం - అసత్య ప్రచారాల్లో ప్రథమం..

## మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ): బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసిందేమీ లేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బు కోసం చేసే రాజకీయాలకే బీఆర్ఎస్ పరిమితమైందని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధిని కుంటుపడేసి, ఇప్పుడు విమర్శలనే ఆయుధంగా చేసుకుని జిల్లాల్లో జెమిని సర్కస్ మాదిరిగా పర్యటనలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు. చేసిన పనులు లేకపోవడంతో రోజువారీ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. మూడు రోజులుగా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తోందని పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు పరిశీలన పేరుతో మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. దాదాపు పూర్తికావొచ్చిన దవాఖానను బయట నుంచే చూసి విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు విదేశాల నుంచి రానున్నందున కొంత జాప్యం సహజమని వివరించారు. వరంగల్ మాజీ నేతలకు ఎమ్మెల్యే సూటి ప్రశ్నలు సంధించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను విభజించినప్పుడు కానీ, నిధుల కేటాయింపుల విషయంలో కానీ మీ నాయకులను ఎప్పుడైనా ప్రశ్నించారా? మీ కాలంలో జరిగిన అభివృద్ధి ఎంత, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఎంత అనే అంశంపై చర్చకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు. బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కూడబెట్టిన నేతలు ఇప్పుడు పారదర్శకతపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. టెక్ స్టైల్ పేరుతో అట్టహాసంగా ప్రకటించిన ప్రాజెక్టులు భూమి దశ దాటలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, రెండున్నరేళ్లలో తీసుకొచ్చిన పనులు ఎటువంటి అవకతవకలు లేకుండా సాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లపై కమిషన్ల ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. "సలహాలు ఉంటే ఇవ్వండి. ఎన్నికల వరకు రాజకీయాలు చేద్దాం. కానీ దాడుల రాజకీయాలను నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు" అని అన్నారు. పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని, ఎన్నికల సమయంలో తప్పకుండా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని, మీ ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో గూండాలు రౌడీలు రాజ్యమేలుతారని, చదువుకున్న విజ్ఞానవంతులుగా మీరు సరైన సమయంలో రానున్న ఎన్నికల్లో నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ప్రజల తీర్పే తుది తీర్పు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబెర్ పల్లకొండ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్, లక్ష్మారెడ్డి, నాయకులు నలుబోల సతీష్, సుగుణాకర్ రెడ్డి, తడుక సుమన్, పున్నం, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం...



జగిత్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర): కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో సంగెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శీతాకాల శిబిరం ఘనంగా ప్రారంభించడం జరిగింది. మంగళవారం సంగెం గ్రామంలోని పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, ఈ ఏడు రోజుల శిబిరం ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ సిటీ స్వరూప వెంకట్రావు మాట్లాడుతూ. తమ గ్రామాన్ని ఎన్.ఎస్.ఎస్ శిబిరం కోసం ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల పాటు జరిగే స్వచ్ఛభారత్, సామాజిక సర్వే, ఆరోగ్య అవగాహన వంటి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పక్షాన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ.రాజ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో భాగంగా గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, ప్లాస్టిక్ రహిత గ్రామంపై అవగాహన, వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ సుధవేని మహేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సుదవేణి భూమయ్య , జె.నగేష్ ,కొమ్ముల మోహన్ రెడ్డి, వార్డ్ మెంబర్ వల్ల కొండ శ్రీహరి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసి కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయాన్నిఅకస్మికంగా తనిఖీ చేసిన మంగళవారం రోజున ఉదయం సమీకృత కలెక్ట రేట్ భవనంలోని ముఖ్య ప్రణాళిక అధికారి కార్యలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత అకస్మికంగా తనిఖి చేసి సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సమయ పాలన పాటించారని ముఖ్య ప్రణాళిక అధికారిని అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమములో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు సన్మానం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 విజన్ ఆంధ్ర జిల్లాస్థాయిలో ఫిజికల్ సైన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జాతీయ సైన్ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా విద్యాశాఖ, పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరశీ జిల్లాలోని అన్ని పాఠశాలల భౌతికశాస్త్ర , జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు సైన్స్ సెమినార్ నుఘాచీ గార్డెన్ ఫంక్షన్ హాల్ మహబూబ్నగర్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య వక్తలుగా సుబ్బారావు చీ×చీ, మల్లికార్జున్, రాజశేఖర్ ప్రొఫెసర్ పాలమూరు యూనివర్సిటీ, పాల్గొన్నారు. అదేవిధంగా ఫిజికల్ సైన్స్ ఫోరం నుండి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. దీనిలో మొదటి రెండవ మరియు మూడవ బహుమతులు గా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి ఇ ఓ ప్రవీణ్ కుమార్,ఘామీ దుంకుడు శ్రీనివాసు సీఎంఓ సుధాకర్ రెడ్డి,, డి.ఎస్.ఓ షంషీర్, కౌకుంట్ల మండల విద్యాధికారులు మంజులత పిల్లల మర్రి జిల్లా సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు పద్మావతి ప్రధాన కార్యదర్శి రాములు ఫిజికల్ సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు ఆనంద్ బయలాజికల్ సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు నర్సింలు గౌడ్,శరత్ కృష్ణ,సాయిబాబా శ్రీహరి రేవతి, అరుణమ్మ,జిల్లాలోని అన్ని పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ,ఇతర పార్టీ నేతలను పరామర్శించిన అనంతరం పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన భారత రాష్ట్ర సమితి బి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కేటీఆర్ ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలు**

- కేతనపల్లిలో మేం 14 స్థానాలు గెలిచాం.
- కాంగ్రెస్ 7 స్థానాలు గెలిచింది.
- వాళ్ళ అధికారం దాహం ఉంది.
- క్యాతన పల్లి ఇబ్రహీం పట్నంలో దురాగతాలకు గురిచేశారు. కౌన్సిల్ హాల్ మహిళ కౌన్సిలర్ల పట్ల అసభ్య కరంగా వ్యవహరించారు.
- మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి భూతులు మాట్లాడితే కేసులు పెట్టలేదు.
- స్పష్ట మైన బలం ఉంది
- ఎంత దిగజారుడు రాజకీయం చేస్తున్నారు.
- బాల్క సుమన్ కొత్తగా జైలు కు పోలేదు.
- సుమన్ ను జైల్లో పెడితే భయపడు తారేమో అనుకుంటారు.
- కేసులకు బయటపడేది లేదు.
- ప్రజా తీర్పు ను గౌరవించడం లేదు.
- డీజీపీ సినిమా డైలాగ్ లు చెప్పారు.. బిజెపి ఎంపీ, ఓ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పోలీసుల్ని తిడితే ఎం చేసారు
- క్యాతన పల్లి లో ఎన్నికలు నిర్వహించాలి.
- రేవంత్ చెప్పినట్టు వినాలి అంటే కండువాలు వేసుకొంది
- అసభ్యంగా ప్రవర్తించిన కాంగ్రెస్ వారి పై చర్యలు తీసుకోవాలి.
- కోవా లక్ష్మీ చేసిన తప్పు ఏంటి
- ఆదివాసి బిడ్డ పై కేసు పెట్టారు.
- ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించే వారి పై చర్యలు తీసుకోవాలి.
- కావాలని ఆదిలాబాద్ జైల్లో పెట్టారు.
- రైతులకు రైతు బంధు ఇచ్చే తెలివి లేదు.
- రాహుల్ కుటుంబానికి పంపిస్తా అన్న కోట్లు.. తెలంగాణ ప్రజల రక్త మాంసాలు కాదా
- అది ఎవరి సొత్తు ఈ డీ, బీజేపీ ఎం చేస్తున్నది
- వెయ్యి కోట్లు ఇస్తా అంటే బీజేపీ ఎం చేస్తుంది



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని అరాచకాలు చేసినా కాంగ్రెస్ పార్టీకి, భారతీయ జనతా పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. మా పార్టీ అభ్యర్థులను బెదిరించడం, భయపెట్టడం, దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ చేసింది. ఇదే కాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా అనేక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను, దుర్మార్గాలను మొత్తం రాష్ట్రం గమనించింది. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో మా పార్టీకి 10 స్థానాలు, మాతో పొత్తులో ఉన్న సిపిఐ పార్టీకి 4 స్థానాలు – మొత్తం 14 స్థానాలు వస్తే అధికారం చేజిక్కకుండా కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేసింది. కేవలం ఏడు స్థానాలు 22 స్థానాల్లో గెలిచినా అప్రజాస్వామికంగా ఆ మున్సిపాలిటీని దక్కించుకునే అధికార దాహం, కక్కుర్తి కాంగ్రెస్ పార్టీ చూపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు స్థానిక మంత్రి వివేక్ దురాగతాలు, అధికార యంత్రాంగం పూర్తిగా అరాచకంగా ప్రవర్తించి ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేశారు. కేవలం అక్కడే కాకుండా అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నం వంటి చోట్ల కూడా ఇదే రకమైన అరాచకాన్ని కాంగ్రెస్ పార్టీ చేసింది. అయితే క్యాతన్‌పల్లిలో ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మా 14 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి లొంగకుండా నిలబడితే, మా పార్టీ మహిళా కౌన్సిలర్ల మీద కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించి దాడికి దిగినా అక్కడ ఉన్న మంత్రి గానీ, ఎంపీ గానీ నవ్వుకుంటూ చూశారు కానీ నిలువరించే ప్రయత్నం చేయలేదు. ఇంత దిగజారుడు రాజకీయం బహుశా దేశ చరిత్రలో ఎక్కడ కూడా జరిగి ఉండదు. మరోవైపు జనగామలో కూడా దళిత మహిళా కౌన్సిలర్‌ను చేయి పట్టి బలవంతంగా గుంజి చిల్లరగా ప్రవర్తించారు. అయితే క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అరాచకాలను అధికారుల అక్రమాలను ప్రశ్నిస్తే మా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు ఉపాధ్యక్షులు మున్సిపల్ ఉపాధ్యక్షులు మూల రాజిరెడ్డిని, ఇంకొంతమంది పార్టీ నేతలను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే అరాచకాలను అడ్డుకున్నందుకే మా పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కానీ, బీజేపీ ఎంపీ అరవింద్ కానీ అడ్డగోలుగా బూతులు తిట్టిన, బట్టలు ఊడదీసి కొడతా అన్న, ఈడియట్ అంటూ యూజ్ లెస్ ఫెలో అంటూ మాట్లాడిన ఎలాంటి కేసులు పెట్టలేదు పోలీసులు. అయితే రాష్ట్ర డీజీపీ ఒక పార్టీకి ఒక న్యాయం, కాంగ్రెస్ – బీజేపీకి ఇంకో న్యాయం అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నాయకుల అరాచకాలు డీజీపీకి కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. మరోవైపు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో ఒక్కొక్కరికి మూడు కోట్ల రూపాయల డబ్బులు ఆశ చూపినా నిజాయితీ కలిగిన బిడ్డలుగా కౌన్సిలర్లు లొంగలేదు. మీ పైసలు వద్దు, ఖచ్చితంగా మా నాయకుడు కేసీఆర్ వెంట ఉంటాం, మా సోదరుడు సుమన్ వెంట ఉంటామంటూ అండగా నిలబడ్డారు. ఇంత బలంగా నిలబడిన మా పార్టీ కౌన్సిలర్లకు, పొత్తు ధర్మానికి అనుగుణంగా నిలబడిన సిపిఐ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే సుమన్‌ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న వాళ్ళకి ఒక్కటే చెబుతున్నా. సుమన్‌కి ఇవాళ జైలుకు పోవడం కొత్త కాదు, ఉద్యమ కాలంలో అనేకసార్లు జైలుకు పోయిండు, ఆరు నెలలకు పైగా వివిధ సందర్భాల్లో జైల్లో ఉన్నాడు. పోలీసుల అరాచకాలు, పోలీస్ స్టేషన్లు అయితే లెక్కలో లేనంత గొప్పగా పోరాటం చేసిండు. అలాంటిది రేవంత్ రెడ్డి ఈ అక్రమ కేసుతో మా నాయకుడిని భయపెట్టిస్తామంటే ఎవరూ భయపడరు. ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి, మళ్ళీ నువ్వు చిప్పకూడు తినే టైం వస్తుంది. తప్పకుండా ఆ రోజు నువ్వు తగిన శిక్షను అనుభవిస్తావు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కూడా పెద్ద పెద్ద సినిమా డైలాగులు కొట్టినాడు – రెడ్ బుక్ ఉండదు, పింక్ బుక్ ఉండదు, కాకి బుక్ ఉంటుంది అని. మరి ఈరోజు కాకి బుక్ ఎక్కడికి పోయింది? మీ పోలీసులను యూజ్ లెస్ ఫెలో అన్న, బట్టలు ఊడదీసి కొడతా అన్న కేసు ఎందుకు పెట్టడం లేదు? రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది కాబట్టి వాళ్లకు ఒక నీతి, ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మాకు ఒక నీతి అనే విషయాన్ని డీజీపీ తెలియజేయాలి. డీజీపీ గానీ, రేవంత్ రెడ్డి గానీ అధికారం ఎవడికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. రానున్న రెండు సంవత్సరాల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కచ్చితంగా మీ అరాచకాలకు అప్పుడు తగిన శిక్షను అనుభవిస్తారు. ఈరోజు చట్టాలను, ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ప్రతి ఒక్కరిని వదిలిపెట్టకుండా ఎక్కడున్నా పట్టుకొని కచ్చితంగా శిక్షిస్తాం. ఇక ఎలక్షన్ కమిషన్ కూడా ప్రజాస్వామికంగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వెంటనే క్యాతన్‌పల్లి మరియు ఇబ్రహీంపట్నం, ఖానాపూర్‌లో ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకతగా పెట్టాలి. సీసీ కెమెరాల మధ్య సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు జరగనివ్వండి, గెలిచిన వాళ్లను ప్రమాణ స్వీకారం చేయనియ్యండి. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారు. అలాంటి వాళ్ళు అవసరమైతే కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పనిచేయాలని హెచ్చరిస్తున్నాము. ఎవరు ఎవరైతే తప్పులు చేశారో వాళ్ళందరినీ గుర్తుంచుకొని కచ్చితంగా వాళ్లను వదిలిపెట్టేది లేదు. మా ఎమ్మెల్యే ఆదివాసీ బిడ్డ కోవ లక్ష్మి పైన కూడా అక్రమంగా కేసు పెట్టారు. నిజాయితీగా పార్టీ పని చేసి, ప్రజాస్వామికంగా ప్రజల తీర్పును గౌరవించేలా కాపాడుకోవడమే ఆమె చేసిన తప్పా? ఇలా అడ్డగోలుగా అక్రమ కేసులు పెడుతున్న ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో శిక్ష అనుభవించక తప్పదు. ఈ మొత్తం మున్సిపల్ ఎన్నికల దుర్మార్గాలను ఎలుగెత్తి బయటకు తీసుకువచ్చిన మీడియాకి, సోషల్ మీడియాలో బలంగా మా పార్టీ తరఫున పనిచేసిన సోషల్ మీడియా వారియర్లకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు కూడా భారీ ఎత్తున తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సుమన్ మరియు పార్టీ నాయకుల బెయిల్ కోసం న్యాయస్థానాలను పార్టీ లీగల్ న్యాయస్థానాల్లో ప్రభుత్వ అరాచకాలను ఎదిరిస్తున్నది. న్యాయ నిపుణులు, మా లీగల్ టీమ్ అంతా ఉన్నారు. మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉంది. కోర్టు తప్పకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని నమ్ముతున్నాం. తప్పు చేసిన వాళ్ళని శిక్షించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా మరి మా మహిళా కౌన్సిలర్ల మీద అసభ్యంగా ప్రవర్తించారో, వారి మీద చర్యలు తీసుకోండి, వారిని జైల్లో పెట్టండి. మా నాయకులను వదిలిపెట్టండి అని చెప్పి న్యాయస్థానానికి కూడా మా న్యాయవాదులు అప్పీల్ చేస్తారు. మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉంది, తప్పకుండా న్యాయం గెలుస్తుంది... అదిలాబాద్ ఇన్చార్జి మాజీ మంత్రి జోగు రామన్న. బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే,గంగుల కమలాకర్ ఎమ్మెల్యే, సంజయ్ కల్వకుంట్ల ఎమ్మెల్యే,కె.పి. వివేకానంద గౌడ్, ఎమ్మెల్య, గ్యాదరి కిషోర్ మాజీ ఎమ్మెల్యే,గొంగిడి సునీత మాజీ ఎమ్మెల్యే,.జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఆర్మూర్,జాన్సన్ నాయక్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్, మాజీ చైర్మన్ తుంగ బలు సతీశ్,పల్ల ప్రవీణ్ ,బి.ఆర్.ఎస్.వి. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, పట్టణ విస్తీర్ణంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ విమానాజ శ్రయం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ఆయన సంబంధిత శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానంగా రన్ వే విస్తరణకు సంబంధించి రహదారుల మళ్లింపు, విద్యుత్ లైన్ల తరలింపు వంటి అంశాలపై ఆర్అండ్‌బీ, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసేకరణలో భాగంగా ప్రభావితమయ్యే వ్యవసాయ భూములకు సంబంధించి పూర్తి స్థాయి అంచనాలతో కూడిన నివేదికలను తక్షణమే సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రాజెక్టు ఆలస్యం కాకుండా ప్రతి అడుగులోనూ పారదర్శకత పాటించాలని అధికారులను కోరారు.ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విమానాశ్రయ పనుల్లో నెలకొన్న సాంకేతిక అడ్డంకులను తొలగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల విషయంలో తాము నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సరిహద్దు జిల్లా అయిన ఆదిలాబాద్‌కు ఈ విమానాశ్రయం ఒక వరంలా మారుతుందని అన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, విమానాశ్రయం రాకతో ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని, దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి మార్గాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి24 ఫిబ్రవరి: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కే.హైమావతి తెలిపారు.ఈనెల 25వ తేదీ నుండి ఏప్రిల్ 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండో సంవత్సరం విద్యార్థులు 10089 మంది మొత్తం 20035 మంది పరీక్షలకు హాజరుకానుండగా 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలోఎలాంటి అవంచనీయసంఘటనజరగకుండా ఇంటర్మీడియట్పరీక్షలను పగడ్బందీగానిర్వహిస్తామనితెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల (మార్చి) 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటలవరకు నిర్వహిస్తారని వివరించారు.పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు,అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు



చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకుసూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 163 దీఎూ సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాలసమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకుసూచించారు, పరీక్ష సమయానికి విద్యార్థులుపరీక్షకేంద్రాలకుచేరుకునేలా ఆర్టీసీబస్సులు నడపాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని ఆదేశించారు.అలాగే విద్యార్దులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్దులు మానసికంగా ఒత్తిడికి గురైతే , ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం: 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు విద్యార్దులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం: 9949330191 కి ఫోన్ చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిపిఓ రవీందర్, ఆర్టీసీ, రవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 1.60 లక్షలతో ఉచిత చేతి పంపులు ఏర్పటు సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ ఎనోష్ కుమార్

కల్లూరు, ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర ): మండల పరిధిలో ఉప్పల చిలక ఎస్సీ కాలనీ, లంకపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు నందు బాలికల గురుకుల పాఠశాలలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 1.60 లక్షల రూపాయలతో ఏర్పటుచేసిన ఉచిత మంచినీటి చేతిపంపులను మంగళవారం వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్, సిడిఏ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిఏ కార్యదర్శి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఉప్పల చిలక గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. అదేవిధంగా లంకపల్లి గ్రామంలో బాలికల గురుకుల పాఠశాలలో కూడా మంచి నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడం జరిగిందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 1.60 లక్షల రూపాయల విలువగల ఉచిత చేతి పంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిసర ప్రాంతాల్లో



ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఎఐసిసి జిల్లా నాయకులు కొత్తపల్లి మెషెక్, వర్ధన్, జీవన్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఏటీఎం నగదు దొంగను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు రూ.34.90 లక్షలు స్వాధీనం



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24: (విజన్ ఆంధ్ర ): గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం నగదు రవాణా వాహనం నుండి నగదు అపహరణ చేసిన కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం. ఈ నెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలకు నగదు సరఫరా చేస్తున్న వాహనం నుండి రూ.56 లక్షల నగదు అపహరించిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు అదే రోజు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.278/2026గా U/s 306 BNS కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. కాగా కేసుదర్యాప్తులో భాగంగా సంఘటనా స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజ్ సేకరణ, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, సంబంధిత సిబ్బంది విచారణ చేపట్టారన్నారు. సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ నివాసి అయిన నిందితుడు బడిగెరే అజిత్ కుమార్ ఏ శివ (34) సంగెం సెక్యూరిటీ ఏజెన్సీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహల్ స్వస్థలం. ఏటీఎంలో నగదు ఫిల్ చేస్తున్న సమయంలో సహచరులు వాహనం బయట ఉన్న అవకాశాన్ని ఉప యోగించుకుని అజిత్ కుమార్ వాహనాన్ని నగదుతో సహా తీసుకొని పారిపోయాడన్నారు. కొంతసేపు తోటి సిబ్బందిని మభ్యపెట్టి గద్దర్ చౌరస్తా, నల్లగండ్ల ప్రాంతాలకు వెళ్లి నగదు ఉన్న ట్రంక్ బాక్స్‌ను తీసుకుని వాహనాన్ని అక్కడే వదిలి ఆటోలో పారిపోయాడని తెలిపారు. అదే రోజు రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలోని ఒక లాడ్జ్‌లో సాధారణ ప్రయాణికుడిలా దిగాడన్నారు. యాక్స్ బ్లేడ్‌తో నగదు పెట్టెను తెరిచి డబ్బును బ్యాగ్‌లో పెట్టుకుని ఈనెల 13వ తేదీన అనంతపూర్‌కు వెళ్లాడు. అనంతరం బళ్లారి, బెంగళూరు, పుణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులను తప్పించుకునే ప్రయత్నం చేశాడన్నారు. సాంకేతిక ఆధారా లతో నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు ఈరోజు ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదే రోజు విచారణలో అతని వద్ద నుంచి 34,90,000/- నగదు స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామా నిర్వహించామని తెలిపారు. మిగిలిన నగదును జల్సాల కోసం వాడుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని ఈరోజు రిమాండ్‌కు తరలించామన్నారు. డ్రైవర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం 2005 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడి అనుమానాస్పద కదలికలను గమనించి పోలీసులకు సమా చారం అందించిన ఎస్‌వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్‌ను పోలీ సులు అభినందించారు. ఈ కేసును డీసీపీ సెరిలింగంపల్లి జోన్ సీ హెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో, నార్సింగి సీసీఎస్ మాదాపూర్ సహకారంతో గచ్చిబౌలి పోలీసులు, డిటెక్టివ్ విభాగం, క్రైమ్ బృందం సమన్వయంతో ఛేదించారు.

# బాసరలో ఈనెల 26 తేదీన హిందూ జోడో యాత్ర విజయవంతం చేయండి



విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 24 ( బాసర ప్రతినిధి) : నిర్మల్ జిల్లా బాసరలో ఈనెల 26 వ తేదీన హిందూ జోడో యాత్రను విజయవంతం చేయండనీ కల్కి ధామ్ ఆశ్రమం ధర్మగురు శ్రీ డా. సరస్వతి ఆనంద మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరి హర కాటేజ్ కల్కి ధామ్ ఆశ్రమం నుండి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం అనంతరం టాక్లి వరకు శోభా యాత్ర ముధోల్ లోని బసవ గార్డెన్ వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. మహిళల మంగళ హారతుల మధ్య భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు హాజరై సనాతన ధర్మాన్ని కాపాడాలని, హిందూ జోడో యాత్రను దిగ్విజయం చేయాలని జిల్లా వీర శైవ లింగాయత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు గంగాధర్ పాటిల్. అధ్యక్షులు శంకర్ పాటిల్. జిల్లా ఉపాధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ పటేల్. మండల వీర శైవ లింగయత్ కమిటీ మాజీ అధ్యక్షులు దేవుని శంకర్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు అవగాహనతో నివారణ సాధ్యం - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**హెల్మెట్ ధరించేలా, ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రోత్సహించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**గృహలక్ష్మిలు తలుచుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు.**

**తమ కుటుంబ సభ్యులు హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలి**

**ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించేలా పర్యవేక్షించాలి**

**ప్రమాదాల నివారణకు తమ వంతు పాత్ర పోషించాలి**

**పాల్గొన్న డ్వాక్రా మహిళలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు**

**ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చైతన్య పరచాలని సూచన**

**తమ ఇంట్లో భర్త, పిల్లలు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు హెల్మెట్ ధరించినది వాహనం నడపకుండా గమనించాలి,**

**పాల్గొన్న జిల్లా అధికారులు**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) ఇంటికి గృహలక్ష్మి మహిళ కావున మహిళకు అవగాహన కల్పించడం వల్ల రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని సదుద్దేశంతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో మంగళ వారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆలోచన మేరకు ప్రారంభమైన కార్యక్రమం "అరైవ్ ఆలైవ్ 2.0" లో పట్టణంలోని అంగన్వాడి, ఏఎన్ఎం ఆశా వర్కర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మరియు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో మహిళలు మీటింగ్ జరుగుతున్న సందర్భంలో రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ వారు హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తలుచుకుంటే ప్రతి ఒక్కటి సాధ్యమని ప్రమాదాల నివారణ మహిళలు ఆధిపత్యంతో సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించేలా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించగా వాహనం నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ సైడ్ ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ లాంటివి చేయవద్దని తెలిపారు. అదేవిధంగా ఈరోజు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మంగళ వారం అన్ని మండల కేంద్రాలలో మహిళలకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం తమవంతు కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు గృహలక్ష్మి గా పాత్ర పోషిస్తుంటారని కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం రాకుండా పర్యవేక్షించాలంటే వారు సమాజ భద్రతలో, కుటుంబ భద్రతలో కీలక పాత్ర పోషిస్తూ తమ కుటుంబ సభ్యుల ప్రాణ రక్షణకు ట్రాఫిక్ నియమాలు పాటించేలా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా తమ కుటుంబ సభ్యులు భర్త, పిల్లలు, అన్నదమ్ములు ప్రతిరోజు వాహనంపై బయటకు వెళ్తున్న సమయంలో హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని, హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 250 మంది మహిళలు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాటిస్తూ తమ ఏరియాలలో జరుగు కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి చైతన్య పరుస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా చావర అకాడమీ పాఠశాల విద్యార్థులు వారి నృత్య ప్రదర్శన ద్వారా ట్రాఫిక్ నియమాలపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేలా చక్కటి ప్రదర్శనను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన పి మౌనిక , మెప్మా పీడీ సివిఎన్ రాజు, అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు కె నాగరాజు, కర్రె స్వామి, ప్రణయ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్





గద్వాల ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ): పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ అన్ని జిల్లాల కలెక్టర్లు పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని, ఇతర మౌలిక వసతులన్నీ కల్పించాలని ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పాల్గొన్నారు. వీసి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్షలు జరిగే ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థులతోపాటు పరీక్షల విధులు నిర్వర్తించే ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువులు, సెల్ ఫోన్స్ పరీక్ష కేంద్రాలకు తీసుకు రాకూడదన్నారు. పరీక్షలు జరగడానికి గంట ముందే ఆయా కేంద్రాల్లోని హాల్స్ ను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాథమిక చికిత్స, తాగునీరు, టాయిలెట్స్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రెవెన్యూ , తపాలా, రవాణా, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు కూడా తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, డిఐఈఓ హృదయ రాజు, డిటిఓ వెంకటేశ్వరరావు, డిపిఓ శ్రీకాంత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): జిల్లాలో బాల్య వివాహాలు,బాల్య కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 1 నుండి జనవరి 31, 2026 వరకు జిల్లా స్థాయిలో బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ – 12 క్రింద 77 పిల్లలను రక్షించినట్లు తెలిపారు. 2019 నుండి 2025 వరకు జిల్లాలో మొత్తం 2323 పిల్లలను రక్షించి,పునరావాసం,విద్య, ఇతర అవసరాలను కల్పించామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా బాల్య వివాహాలు జరిగితే వెంటనే డయల్ 100,1098 ఇతర సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే పోలీసులు తప్పనిసరిగా సంఘటనా స్థలానికి చేరుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ వాత్సల్య పథకం 2020 నుండి 2025 వరకు 217 మంది ఆర్ఫన్లు ( అనాథలు ), కోవిడ్/సేమీ ఆర్ఫన్లు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్న పిల్లలకు మొత్తం ఆర్థిక సహాయం రూ. 1,47,68,000/- అందించడం జరిగిందన్నారు. పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి, బాధితులకు పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు విద్యా, ఆరోగ్యం అందించి సమాజంలో వారిని అభివృద్ధిపథంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. జిలాల్లో ప్రతి నెల 10 రోజులకుపైగా విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకపోతే, సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే సీడీపీఓలకు సమాచారం అందించాలని,ఆ వివరాలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పరిశీలించి పిల్లల తండ్రి తండ్రులకు కౌన్సిలింగ్ చేసి పట్టి పిల్లలను తిరిగి పాఠశాలకు చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు, జనన సర్టిఫికేట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తే బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థలను పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,అడిషనల్ ఎస్పీ శంకర్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని సునంద,డీఈఓ విజయ లక్ష్మి,చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు,జిల్లా అధికారులు, డిసిపిఓ నరసింహులు, ఎన్.జీ.ఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

## కలెక్టర్ కు వినతిపత్రం అందించిన జర్నలిస్టు నాయకులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్ట్ లతో పాటు అన్ని విభాగాల్లో అక్రిడిటేషన్ కార్డులు తగ్గింపు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళనలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగానే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో డెస్క్ జర్నలిస్ట్ లతో పాటుగా మిగతా యూనియన్ ల నాయకులు పాల్గొని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం డెస్క్ జర్నలిస్టులకు గతంలో వలే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే+ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, బిఆర్ లెనిన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, డెస్క్ జర్నలిస్టులు శంకేషి శంకర్ రావు, సిహెచ్ సోమనర్సయ్య, వర్దెల్లి లింగయ్య, అల్లం రాజేష్ వర్మ, నాయకులు కోరుకొప్పుల నరేందర్,బోల్ల అమర్, బొడిగె శ్రీనువాస్,సంపత్ రావు, కిరణ్ రెడ్డి,పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్,శ్రీకాంత్, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించకపోతే ప్రాణాలకే ముప్పు

**- రోడ్డు భద్రతపై అవగాహన**

**- మృతుడి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా హెల్మెట్ల పంపిణీ**

**- అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధ విహార్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగోషే పెంటు(బెండార గ్రామం) కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు 25 హెల్మెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మృతుడి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణనష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. అలాగే రాష్ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. వాహనదారులు అందరూ తమ వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీ ఐ సత్యనారాయణ,ఎస్ ఐ మహేందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**సీఎస్ కె.రామ కృష్ణ రావు**


**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**


**10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**





కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ... ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

# ఉక్రెయిన్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ టీం లీడర్‌గా ఎంపీ అర్వింద్ నియామకం



నిజామాబాద్ ఫిబ్రవరి24:(విజన్ ఆంధ్ర )పార్లమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉక్రెయిన్ దేశానికి సంబంధించిన పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ టీం లీడర్ గా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి నియమితులయ్యారు. ఈ ఫ్రెండ్షిప్ గ్రూప్ ద్వారా భారత్ మరియు ఉక్రెయిన్ దేశాల మధ్య పార్లమెంటరీ స్థాయిలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని పెంపొందించడం, అలాగే విద్య, వాణిజ్యం, సాంస్కృతిక రంగాలలో సహకార అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్వింద్ టీం లీడర్ గా ఉన్న ఈ గ్రూపులో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ రాజ్యసభ (NOM) లక్ష్మీకాంత్ పప్పు నిషాద్ లోక్‌సభ (SP), అమర్ శరద్రావ్ కాలే లోక్‌సభ (NCP`SP),ఖలీలుర్ రహమాన్ లోక్‌సభ (AITC),హనుమాన్ బేనివాల్ లోక్‌సభ (RLP),డా. ప్రభా మల్లికార్జున్ లోక్‌సభ (INC),శివమంగళ్ సింగ్ తోమర్ లోక్‌సభ (BJP) ఐ.ఎస్. ఇన్‌బదురై రాజ్యసభ (AIADMK),రణదీప్ సింగ్ సుర్జేవాలా రాజ్యసభ (INC),సదానంద్ మ్హాలు తనవాడే రాజ్యసభ (BJP) సభ్యులుగా ఉన్నారు. ఈ ప్రతిష్టాత్మక బాధ్యతకు ఎంపిక కావడం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం. అర్వింద్ ధర్మపురి ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచుతారని, ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రధాని మోదీ కి, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా , కేంద్రమంత్రి కిరణ్ రిజిజు లకు ఎంపీ అర్వింద్ ధన్యవాదాలు తెలియజేశారు. కాగా తెలంగాణ నుంచి కువైట్ టీం లీడర్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఒమన్ టీం లీడర్ గా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ టీం లీడర్లుగా ఎంపికయ్యారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్: జె. శ్రీనివాస్

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి,లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఎస్‌డీసి,ఆర్ & ఆర్,ల్యాండ్ అక్విజిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అన్ని సాగునీటి ప్రాజెక్టుల పనులలో పురోగతి తీసుకురావాలన్నారు. విభాగాల వారీగా సమీక్షించిన ఆయన, భూసేకరణ, పునరావాసం, ఆర్ అండ్ ఆర్, నష్ట పరిహారం చెల్లింపులు తదితర అంశాలలో ఉన్న పెండింగ్ విషయాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిబంధనల ప్రకారం రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. ప్రాజక్టులు పూర్తి అయితే వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని,రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వ యంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు,రెవిన్యూ ,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ,లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వీసీ అనంతరం ఇంటర్మీడియట్,ఎస్.ఎస్.సి (SSC) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై .. జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్



శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలన్నారు .ఈ సంవత్సరం జిల్లా లో ఇంటర్మీడియట్ లో మొత్తం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు గాను 12,813 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు . పదవ తరగతి పరీక్షకు 50 పరీక్షా కేంద్రాలు, 8933 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.రవాణా శాఖ ద్వారా గ్రామీణ మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 250 మంది భక్తులతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



జనగామ, ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర): జనగామ భక్తబృందం ఆధ్వర్యంలో జనగామ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి 11 హనుమాన్ దేవాలయాలలో 11 మంగళవారాలు చొప్పున 11 సార్లు మొత్తం 11116 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి మంగళవారం జనగామ పట్టణం వెంకన్న కుంటలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉద్యాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో నిర్వాహకులు మాదారపు కల్పన-సత్యనారాయణ మరియు పజ్జూరి శారద-లక్ష్మీనరసయ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 250 మంది భక్తులు హాజరై సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. తదనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదం అందజేశారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం పట్టణంలోని మహిళలంతా ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులు అందరికీ దన్యవాదాలు తెలియజేశారు.

# కుత్బుల్లాపూర్‌లో కమలం కసరత్తు

## శిక్షణ మహా అభియాన్‌తో బీజేపీ గేర్ మార్చింది

### బూత్ స్థాయి బలోపేతమే లక్ష్యంగా జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నేతల దిశానిర్దేశం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): రాబోయే రాజకీయ సమరానికి సన్నద్ధమవుతూ భారతీయ జనతా పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కసరత్తు ప్రారంభించింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026' జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటెల రాజేందర్ , మల్లారెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ మూల సిద్ధాంతాలైన ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలంటే బూత్ స్థాయి వ్యవస్థ బలపడాలని వారు స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన పార్టీ ప్రతినిధులు, శ్రేణులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పార్టీ కార్యాచరణపై సమగ్ర అవగాహన పొందారు. ఎన్నికల దృష్ట్యా బూత్ కమిటీల బలోపేతం, డోర్-టు-డోర్ ప్రచారం, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించబడినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు , రావుల పృథ్వి, చక్రధర్, భాస్కర్,



నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుండి నగర స్థాయి వరకు విస్తరించే దిశగా సమన్వయంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపిన ఈ శిక్షణ మహా అభియాన్, కుత్బుల్లాపూర్‌లో బీజేపీ రాజకీయ కదలికలకు కొత్త ఊపునిచ్చిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# రోడ్డు భద్రతపై పలు కీలక నిర్ణయాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): జిల్లా స్థాయి జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్డు భద్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైవేలపై స్పీడ్ లిమిట్ బోర్డులను స్పీడ్ గన్ పాయింట్‌కు రెండు నుంచి మూడు వందల మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలలో కామారెడ్డి పోలీసులు 22 ప్రాంతాలలో రోడ్ సేఫ్టీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్పీడ్ తగ్గించేందుకు రేడియం లైట్లతో డ్రమ్ములు ఏర్పాటు చేయడం, రోడ్డుపైకి వచ్చిన ముళ్లపదార్థాలను తొలగించడం, స్టాపర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అదేవిధంగా నేషనల్ హైవే 44 పై కొనసాగుతున్న అండర్‌పాస్‌లు మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలపై పోలీసు శాఖ త్వరితగతిన ఏఆర్ టి నివేదికలను సేకరించి సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జరిగిన ఎన్ సి ఓ ఆర్ డి నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశంలో మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా మానసిక వైద్యులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, రోడ్డు రవాణా అధికారి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి తదితర సభ్యులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు."మత్తు పదార్థాలపై యుద్ధం మత్తు పదార్థాల రహిత కామారెడ్డి" లక్ష్యంగా ప్రతి శాఖ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ రవాణా , వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి ఆర్ అండ్ బి మోహన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులను విస్మరించినందుకే కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితం

**ఉద్యమకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిన రేవంత్ రెడ్డి ఇంకా పదేళ్లు ముఖ్య మంత్రిగా కొనసాగుతారు**

**తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి**


హైదరాబాద్, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో మంగళవారం గన్ పార్కులోని అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో కెసిఆర్ తెలంగాణ ఉద్యమకారులను ఏరోజు పట్టించుకోలేదని ఉద్యమకారుల సంక్షేమం గురించి ఆలోచన చేయలేదని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బంతిపూలతో ఉద్యమం చేసిన తన కూతురు కవితకి గత ప్రభుత్వంలో సంచిత స్థానం లభించిందని అంతే తప్ప ఏ ఉద్యమకారునికి టిఆర్ఎస్ పాలనలో సమిచితస్థానం లభించలేదని, ఉద్యమకారులు చేసిన ఉద్యమాన్ని కేవలం తన కుటుంబం మాత్రమే ఈ ఉద్యమం చేసిందని సమాజానికి చెప్పుకోవడం గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి వెన్నతో పెట్టిన విద్యఅని అన్నారు. ఉద్యమకారుల గురించి ప్రస్తావన లేకుండా అమరవీరుల కుటుంబానికి పాలనలో భాగస్వామ్యం లేకుండా కనీసం వారి కుటుంబ సంక్షేమం గురించి ఆలోచించని అతి క్రూరమైన వ్యక్తి కెసిఆర్ అని ధ్వజమెత్తారు. కల్వకుంట్ల కవిత గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఉద్యమకారుల ముసుగు వేసుకొని మళ్లీ తెలంగాణలో తిరుగుతూ దొంగ నాటకాలు ఆడుతోందని, ఆ ప్రభుత్వం పట్టించుకోకపోతే హైదరాబాదులో ఇల్లు లేదు అన్న కల్వకుంట్ల కవితకు వందల కోట్ల బంగ్లా మద్యం వ్యాపారంలో వచ్చిన లక్షల కోట్లు ఎక్కడివి అని ప్రశ్నించారు. ఆ వందల కోట్ల గురించి ప్రజలకు



తెలియజేసి ప్రజలను క్షమాపణలు కోరి అప్పుడు రాష్ట్రంలో పర్యటించాలని కల్వకుంట్ల కవిత కు పిడమర్తి రవి సూచించారు. ప్రస్తుత ప్రజా పాలనలో ఉద్యమకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గా పెద్దపీట వేస్తూ.. ఉద్యమకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టే విధంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని మంత్రిమండలి ప్రకటించడం, వెంటనే రాష్ట్ర హైకోర్టు ఉద్యమకారుల కు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని చెప్పడం అదేవిధంగా ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గురించి రేవంత్ రెడ్డి పట్టించుకొని ఉద్యమకారుల సంక్షేమానికి అభివృద్ధికి తోడ్పడితే మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు ఎండి రహీం, డాక్టర్ బోమ్మెర స్టాలిన్, చిరుమర్తి రాజు, డాక్టర్ మీసాల మల్లేష్,బోరెల్లి సురేష్, చింతమల్ల శోభన్ బాబు, సైదాబాద్ గణేష్, ఆంజనేయులు, కంపాటి వెంకట్ గౌడ్, దేవరకొండ నరేష్, నక్క మహేష్, జోగు గణేష్, ఆరె కంటి శ్రీకాంత్, చాగంటి శేఖర్, ఓంకార్, రాజు యాదవ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీలలో అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని పరిశ్రమలలో, అగ్ని ప్రమాదాలు, పేలుళ్ళు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కంపెనీల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ తో కలసి పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు, పేలుళ్ల ను నివారించేందుకు తీసుకోవలిసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలోని కర్మాగారాలు మరియు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై సమీక్షించారు. జిల్లాలోని రసాయన, బల్క్ డ్రగ్స్ మరియు ప్రమాదకర (Hazardous) కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికుల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా, పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాల న్నారు.అగ్ని ప్రమాదాలు ,పేలుళ్ల నివారణ చర్యలు, భద్రతా ప్రమాణాల



కఠిన అమలు, కార్మికుల ప్రాణ భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించి, వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఏదైనా ప్రమాదం సంభవించిన సందర్భంలో స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని, విషపూరిత వాయువులు లేదా పొగ వల్ల చుట్టుపక్కల నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ప్రజలను సురక్షిత చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ దేవి, డిఐసి రవీందర్, జిల్లా ఫైర్ అధికారి సందేశ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, నల్గొండ, డ్రగ్ ఇన్స్పెక్టర్బాలకృష్ణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే 'దాడి' జరిగిందని అబద్ధాలు

## -పిసిసి జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి

- ఆర్మూరు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చెందినం స్మగ్లర్ - గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి
- ముస్లింలు, రోహింగ్యాలు, గుళ్ళు, దేవుళ్ళు అంటూ మత రాజకీయాలు - పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు
- బిజెపి అధిష్టానాన్ని వెర్రి పుష్పాలను చేస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు పిసిసి జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, నియోజకవర్గ యువజన నాయకుడు గుడుగుల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేణి సందీప్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే 'దాడి' జరిగిందని అబద్ధాలు ఎరాజకీయాల్లో గెలవగానే సరిపోదు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. కానీ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తీరు చూస్తుంటే దొంగే దొంగ అన్నట్టు అన్న చందంగా ఉంది. కాలేజీ భూముల కబ్జా భాగోతం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో, తనపై దాడి జరిగిందంటూ కొత్త నాటకానికి తెరలేపారు. - ఎసొంత బంధువుపైనే దాడి.. ఇదా మీ రాజకీయం ఎనిజానికి వెంకటరమణారెడ్డిపై ఎవరూ దాడి చేయలేదు. వాస్తవం ఏమిటంటే, ఆయనకు అత్యంత సమీప బంధువు, నిత్యం టచ్‌లో ఉండే వ్యక్తిని చర్చల పేరుతో పిలిపించి, స్వయంగా ఎమ్మెల్యే అనుచరులే ఆయనపై దాడి చేసి కారును ధ్వంసం చేశారు. ఈ నిజాన్ని దాచిపెట్టి, రాష్ట్ర నాయకత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ 'వెర్రిపుష్పాలను' చేస్తున్నారు.ఎదొంగలు.. దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్టు,ఎమ్మెల్యేను పరామర్శించడానికి వస్తున్న నాయకుల చరిత్ర కూడా తక్కువేమీ కాదు. ఒకరు కాలేజీ భూముల కబ్జాకోరు అయితే, మరొకరు చందనపు స్మగ్లింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న రాకేష్ రెడ్డి. ఇలాంటి వ్యక్తులు పక్కన చేరి నీతులు చెబుతుంటే కామారెడ్డి ప్రజలు నవ్వుకుంటున్నారు.ఎపొద్దున లేస్తే ముస్లింలు, రోహింగ్యాలు, గుళ్ళు, దేవుళ ్ళ అంటూ మత రాజకీయాలు చేయడం తప్ప, నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడితే నోరు పడిపోతుందా ఎప్రజానాయకుడిపై విమర్శలా?: ఓడినా గెలిచినా, కరోనా కష్టకాలంలోనూ, వరదల్లోనూ ప్రజల వెంటే ఉంటూ అండగా నిలిచే మా నాయకుడిని విమర్శించే స్థాయి మీకు ఉందా?ఆయనకు పదవులతో సంబంధం లేదు, ప్రజల గుండెల్లో చోటు ఉంది.ఎమీ క్యాంప్ కార్యాలయం వద్దకు మహేందర్ రెడ్డి తప్ప, కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండో వ్యక్తి వచ్చాడని నిరూపించగలరా.. నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి మేము సిద్ధం ఎమీ గ్రాఫ్ పడిపోతోందని, అవినీతి చిట్టా బట్టబయలవుతుందని భయపడి ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారు. బాధితులు ఒక్కొక్కరుగా ధైర్యంగా ముందుకు వస్తున్నారు. మీ అవినీతి సామ్రాజ్యం కూలిపోయే రోజులు దగ్గరపడ్డాయి. పిచ్చి వేషాలు వేస్తే ప్రజలు మిమ్మల్ని మళ్ళీ అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వరు. ఇదే మీకు మొదటి మరియు చివరి ఎమ్మెల్యే పదవి!

# ఇంటర్,పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి..

**ఫిబ్రవరి25 నుండి మార్చి18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ...**

**పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి...**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి...**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి...**

**ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి...**

జిల్లాలో 30 పరీక్ష కేంద్రాల్లో 15123 మంది విద్యార్థులు రాయనున్నారు. ఇంటర్,పదవ తరగతి పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ.ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు రానున్న ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని



అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి నారాయణ , జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, మున్సిపల్ కమిషనర్ స్పందన, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా వైద్యాధికారి సుజాత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి...



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర): జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన సమిండ్ల వాని శ్రీనివాస్,జగిత్యాల ఎమ్మెల్యే డా.,సంజయ్ కుమార్,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని,రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ కు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి24 ఫిబ్రవరి : మంగళవారం సమీకృత జిల్లాకార్యాలయాలసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనది. టీజీ – ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా క్షేత్రస్థాయిలో పరిశీలన చెయ్యాలని ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డీలిస్ట్ చెయ్యాలని తెలిపారు.ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డీఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు ఫ్యూచర్ సిటీపై ఉన్న ధ్యాస.. హెల్త్ సిటీపై లేదు

## బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత, మాజీమంత్రి హరీష్ రావు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన హరీష్ రావు

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ) : రేవంత్ రెడ్డికి కమీషన్లు తెచ్చే రియల్ ఎస్టేట్ ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ధ్యాస.. పేదలకు ప్రాణం పోసే వరంగల్ 'హెల్త్ సిటీ' మీద లేదు అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. వరంగల్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్,తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మా దెబ్బకే సీఎంకు సోయి వచ్చిందని, మొన్న మేము దేవాదుల ప్రాజెక్టును సందర్శించినప్పుడు, సమ్మక్క బ్యారేజీలోని 10 మోటార్లలో కేవలం 6 మాత్రమే నడుస్తున్నాయని, రోజుకు 2700 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట 1700 క్యూసెక్కులు కూడా ఎత్తడం లేదని ఎత్తిచూపామన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఏ విధంగా దెబ్బతింటుందో ప్రజల ముందు ఉంచామన్నారు. ఆ దెబ్బకు తెల్లారి ముఖ్యమంత్రి హడావిడిగా రివ్యూ చేసి అన్ని మోటార్లు నడపాలని ఆదేశించారన్నారు. ఇది బీఆర్ఎస్ విజయమే కాదు, రైతుల విజయం కూడా. డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప.. పనులు కావడం లేదన్నారు. మంత్రులు దేవాదుల ప్రాజెక్టు తమ ప్రాధాన్యత అని పదేపదే చెప్తున్నారు కానీ చేతల్లో మాత్రం చివరి ప్రాధాన్యతగా మారిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 7300 కోట్లు ఖర్చు పెట్టి 3 లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. కానీ ఇప్పుడు ఈ కాంగ్రెస్ మంత్రులు డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్చి 2026 నాటికి పూర్తి చేస్తామంటే, ఉత్తమ్ కుమార్ రెడ్డి 2027 మార్చి డెడ్ లైన్ పెట్టారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఏమో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని మరో కొత్త డెడ్ లైన్ పెట్టారన్నారు. గోకొంటే డేట్ మారుతోందే తప్ప ప్రాజెక్టు అంగుళం పని కూడా ముందుకు సాగడం లేదన్నారు. భూసేకరణకు నిధులు విడుదల చేయడం చేతకాని రేవంత్ రెడ్డి, ఉన్న



మోటార్లను నడపలేక రైతుల పంటలు ఎండిపోయేలా చేస్తున్నాడన్నారు.రెండున్నరేళ్లలో ముఖ్యమంత్రి గోదావరి మీద ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరిపై అనేక బ్యారేజీలు నిర్మించి, 312 కిలోమీటర్ల మేర గోదావరిని నిండుకుండలా సజీవంగా ఉంచిందన్నారు. తొమ్మిది ఏళ్లలో మేం 48 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే, మీ రెండున్నరేళ్లలో కనీసం లక్ష ఎకరాలకైనా నీళ్లిచ్చారా? అని అన్నారు. ఇరిగేషన్ మీద అసెంబ్లీలో మాట్లాడతామని ముఖ్యమంత్రి అంటున్నారని, మేము మీ సవాలును స్వీకరిస్తున్నామని అన్నారు. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు.. ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలే న్యాయ నిర్ణేతలు. ఎవరు ఏం చేశారో అసెంబ్లీ వేదికగా తేల్చుకుందామన్నారు.మొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూలో మాట్లాడుతుంటే, ఆయనను ఆపి కడియం శ్రీహరికి దేవాదులపై మంచి నాలెడ్జ్ ఉంది, నెక్ట్స్ రివ్యూలో ఆయన్ను పిలవండి అని సీఎం అనడం ఇరిగేషన్ మంత్రిని అవమానించడమే అని అన్నారు. నీ సొంత క్యాబినెట్ మంత్రికే ఏమీ తెలియదని సీఎం చెప్తుంటే, ఇక వేరే వాళ్లతో ఎలా పనులు చేయిస్తారని ప్రశ్నించారు. దేవాదులను పక్కనపెట్టి ఆంధ్రాకు నీళ్లు ఎలా వదులుతున్నావో, నల్లమల సాగర్ కు ఎలా సహకరిస్తున్నావో తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ముందు ఆ 10 శాతం పనులు పూర్తి చేసి రైతుల పొలాలకు నీళ్లివ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోందని అన్నారు.ఈ ఆసుపత్రి 2024 దసరాకే ప్రారంభం కావాల్సిందన్నారు. కేసీఆర్ ఉండి ఉంటే ఈపాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక పనులు అటకెక్కి, రెండు దసరాలు పోయి మూడో దసరా వస్తున్నా కదలడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీకి పెట్టిన శ్రద్ధలో 10 శాతం పెట్టినా ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవి అని అన్నారు. రోగుల బంధువుల కోసం కేసీఆర్ ధర్మశాల నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సగానికి సగం తగ్గించింది. రోడ్ నెట్వర్క్, ఎలివేషన్ వర్క్స్ అన్నీ తగ్గించేశారన్నారు. కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ హెల్త్ సిటీకి ఎన్ని నిధులు బీఆర్ఎస్ ప్రభుత్వమే సమకూర్చి కావాలో పెట్టిందన్నారు. కానీ మీరు డిజైన్ల మార్పు పేరుతో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారని,2000 పడకల ఈ ఆసుపత్రికి 2000 మంది నర్సులు, 1500 మంది డాక్టర్లు, 1000 మంది పారామెడికల్ సిబ్బంది కావాలన్నారు.ఇంతవరకు రిక్రూట్మెంట్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా? నోటిఫికేషన్ ఇచ్చారా? కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా? లేక బస్తీ దవాఖానానా? అన్నారు.ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు? బీఆర్ఎస్ హయాంలో వరంగల్ గల్లీగల్లీలో బస్తీ దవాఖానాలు పెట్టామన్నారు. దీన్ని కూడా మరో బస్తీ దవాఖానా చేయకండన్నారు. వెంటనే ఎక్విప్మెంట్, సిబ్బంది నియామకం పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలన్నారు. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఇక్కడే నిరాహారదీక్షకు దిగుతామన్నారు. ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్ లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మందులు లేవు అని, ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. పాత కబుర్లనే తీపి కబుర్లుగా సీఎం చెప్తున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో మైసయ్య అనే రిటైర్డ్ ఎస్సై వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయాడన్నారు. వెంటనే పీఆర్సీ అమలు చేసి, బకాయిలు చెల్లించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఫ్రీ హెల్త్ స్కీమ్ తెచ్చిందన్నారు. ఉద్యోగులకు 1శాతం కంట్రిబ్యూషన్ తో, జర్నలిస్టులకు పూర్తిగా ఉచితంగా సేవలు అందించాలని నిర్ణయించామన్నారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం జర్నలిస్టులను చూస్తేనే విసుక్కుంటోందన్నారు. కేసీఆర్ రూ. 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు బడ్జెట్లలో జర్నలిస్టుల కోసం ఒక్క రూపాయి అయినా కేటాయించిందా? అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడేషన్ కార్డ్ ఇచ్చారా? జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలన్నారు.లేదంటే ప్రమాదవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ను, జర్నలిస్టుల హెల్త్ స్కీము సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిన్న వరంగల్ లో కార్పొరేటర్లను, మొన్న బాల్క సుమన్ను, ఆమనగల్లులో బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కక్షలు కట్టడం కాదు, ముందు ఆసుపత్రి కట్టు రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రి పూర్తయితే కొన్ని వేల మంది పేదలకు వైద్యం దొరుకుతుందన్నారు. కేసీఆర్ మీద పడి ఏడ్వడం మానేసి, 20 లక్షల స్క్వేర్ ఫీట్స్ తో కడుతున్న ఈ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ) : ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వికారాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అడిషనల్ ఎస్ పి రాము నాయక్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 16400 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 13579 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి



లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ నాయక్ , డీఈఓ రేణుకా దేవి,, డీపీఓ జయసుధ, ఆర్టిసి ఆర్.ఎం నమ్రత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24,(విజన్ ఆంధ్ర): జిల్లాలో జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులు, ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, రూట్ అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష రోజున పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్నాపత్రాలు తరలించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేటు బయట క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ సంబంధిత వార్తలు ప్రసారమైతే




ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఏమైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, పరీక్షా కేంద్రంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు కేటాయించిన ప్రకారంగా ప్రశ్నాపత్రాలు వెళ్లేలా అధికారులు పర్యవేక్షించాలని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని, అభ్యర్థులను లోనికి అనుమతించ సమయంలో పకడ్బందీగా తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష సమయం ముగిసే వరకు విద్యార్థులను బయటకు అనుమతించకూడదని సూచించారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

## ఎక్కడా ఎలాంటి తప్పిదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి..

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): మార్చి 14 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చీఫ్ సూపరిండెంట్లను ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఫ్లయింగ్ స్క్వాడ్స్, వాహనాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 73 రెగ్యులర్, 1 ప్రైవేటు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయని పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఫ్యాన్లు తాగునీటి వసతి కల్పించడంతోపాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చాలా పకడ్బందీగా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రత్యేక కృషి చేయాలన్నారు. నిబంధనలు ఎక్కడా అతిక్రమించవద్దని నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగేలా అందరు సహకరించాలని పేర్కొన్నారు. జిల్లాలో




దాదాపు 650 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్నారని తెలిపారు. పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థులు సమయానికంటే ముందుగానే పరీక్ష కేంద్రాలకు వచ్చేలా వాహన సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణం లో పదో తరగతి పరీక్షలు విజయవంతంగా ముగిసేలా సమిష్టిగా అందరం కలిసి కృషి చేద్దామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణపై నియమాలు నిబంధనలు పాటించాల్సిన జాగ్రత్తలు ఇతర అంశాలపై పూర్తిస్థాయిలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి మాధవి ఏసీజీఈ సంధ్యారాణి, డిసిఈబి కార్యదర్శి భగవంతయ్య, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, శ్రీనివాసు కృపారాణి, ఆంజనేయులు అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు దిశా నిర్దేశం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి లిజిల్లా కలెక్టర్ విజయేందిర బోయిలి, కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు, అలాగే పదవ తరగతి (ఎస్ఎస్సి) పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్, చీటింగ్, మాల్‌ప్రాక్టీస్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు కూర్చోవడానికి తప్పనిసరిగా డబుల్ డెస్క్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, గాలి, వెలుతురు సదుపాయం కలిగిన తరగతి గదులు ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. మాస్ కాపీయింగ్, పేపర్ చిట్స్ లేదా ఇతర మార్గాల ద్వారా చీటింగ్ అక్రమాలకు పాల్పడే వారికి ఉపేక్షించరాదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి చీటింగ్ జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163, సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు



చేయాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటిని పోలీస్ పహారాలో పరీక్షా కేంద్రాలకు తరలించి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పరీక్షకు గరిష్టంగా 5 నిమిషాల ఆలస్యంతో వచ్చినా అనుమతించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు తెచ్చే పుస్తకాలు, బ్యాగులు, ఇతర వస్తువులను అక్కడే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీతో మాత్రమే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించాలని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించబోయే ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కౌసర్ జహాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.